

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 02 సెప్టెంబరు 2025

పేజీలు 13


# స్పందన లేని అధికారులపై కలెక్టర్ సీరియస్..?

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు..

**డివిజన్, మండల పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా ఉదయం 9 గంటలకు హాజరై అర్జీలు స్వీకరించి గడువులోపు పరిష్కరించాలి..**

**: జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలపై నిర్లక్ష్యం తగదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని, ఈపీటిఎస్, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల డేటా అప్లోడ్ త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.హెచ్చరించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ లతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు వివిధ అంశాలపై జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయి అధికారులు,

మిగతా 2లో

# దొంగలు ఎక్కడున్నా..

## ఏ కలుగులో ఉన్నా, పోలీసులకు కచ్చితంగా దొరికి తీరాల్సిందే !!



2018 జేఎన్టీయూ సమీపంలో ఎస్బిఐ బ్యాంకు లో 30 లక్షల దొంగతనం.

2018 నుంచి ఆ కేసులో తప్పించుకు తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ దొంగ, "గజరాజు సింగ్ మీనా"ను,

కోయంబత్తూర్ జైలు నుంచి తీసుకువచ్చి,

అనంతపురం జైలుకు తరలించిన వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు.

02



# ఐక్యతే వైసీపీ బలం

- అందరి సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తున్నాం
- ఐదు స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఏకగ్రీవం ఒక చరిత్ర
- నగర మేయర్ మహమ్మద్ వసీం

08

# చంద్రబాబు మంత్రి వర్గంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నా

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

మిగతా 05

# ఉనికిని చాటుకోవడానికి రప్పా రప్పా డైలాగులు


- వైసీపీపై మంత్రి సవిత ఫైర్
- ప్రజలకు న్యాయం చేసేది టిడిపి..

మంత్రి సవితమ్మ

మిగతా 05















## సి.పి.ఎస్ రద్దు చేయాలి...

### గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగుల నిరసన

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ఈ సేవా సెంటర్ సచివాలయం పరిధిలో అనంతపురం జిల్లాలోని సచివాలయ ఉద్యోగులు అందరూ సి.పి.ఎస్ ను రద్దు చెయ్యాలని ఓ.పి.యస్ ను పునరుద్ధరించాలని కోరుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ సెక్రటరీస్ విభాగం, రూరల్ సెక్రటరీస్ విభాగం నుండి వరప్రసాద్ మహేష్, షణ్ముఖ రెడ్డి, రవి, యాగంటి అయ్యా, రాఘవేంద్రరావు, కిరణ్, శివ, రామకృష్ణ, ప్రశాంత్, హరినాథ్ రెడ్డి, రాజశేఖర్,రమేష్, నాగ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకనగర్‌లో అన్నదానం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు వినాయక నగర్ నందు వినాయక సంఘం ఆధ్వర్యంలో ఐదవ రోజు శ్రీ వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉదయాన్నే గంగపూజ వివిధ అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ తలారి రంగయ్యను కలిసిన వైసిపి నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం పరిధిలోని మాల్యం గ్రామం నందు వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీ తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డితో పాటు గ్రామ వైసిపి నాయకులు అందరూ మంగళవారం రోజున వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని వైయస్ పార్టీ గురించి పలు అంశాలను అందరి దగ్గర కొద్దిసేపు సంభాషించారు.

## అవ్వ, తాతలకు ఆసరా ఎన్టీఆర్ భరోసా పెన్షన్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల ఇవ్వవలసిన లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి తెలుగుదేశం నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఆనంద రాజులు మాట్లాడుతూ దేశంలోనే పింఛన్ల సంక్షేమ పథకానికి ఆద్యులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని, దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పింఛన్లను రూ.200ల నుంచి రూ.2000లకు, రూ.3000ల నుండి రూ.4000లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని, గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందారని, అలాంటి పింఛన్ల తొలగింపునకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే కొన్ని కారణాలతో వెరిఫికేషన్లో అర్హులకు కూడా నోటీసులు రావడం బాధాకరమని, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, అర్హులైన అందరికీ దివ్యాంగ పింఛన్ ఇవ్వాలని ఆదేశించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అర్హులైన వారందరికీ పింఛన్ల డబ్బులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లాలెప్ప, ఆనంద్ రాజులు, చాంద్ బాషా, అనిల్ ఇంకా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన లేని అధికారులపై
# కలెక్టర్ సీరియస్...?

➤ మొదటి పేజీ తరువాయి

మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్య ధోరణితో జిల్లా కేంద్రానికి అర్జీదారులు వస్తున్నారని అన్నారు. అలాగే తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా మండల స్థాయి అధికారులు గైర్హాజరు అవుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇకపై ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చాలా వరకు సమస్యలు మండల స్థాయి నుండే వస్తున్నాయని, అందువలన అక్కడే పరిష్కార మార్గాలు చూపి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మాట్లాడి అర్జీలకు సంబంధించి ఖచ్చితంగా రసీదులు అందజేయాలని ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులందరూ తప్పనిసరిగా ప్రతి



సోమవారం పాల్గొనాలని, అలా జరగని పక్షంలో గైర్హాజరయిన శాఖల అధికారులపై ప్రభుత్వ నిబంధనల మేరకు శాఖపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తాను ఇప్పటినుండి ప్రత్యేక దృష్టిని సారిస్తానని, ఎక్కడైనా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అర్జీదారులు సంతృప్తి చెందేలా సత్వరమే సమస్యలను పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు.

## దొంగలు ఎక్కడున్నా ,ఏ మూల దాక్కున్నా, పోలీసులకు కచ్చితంగా దొరికి తీరాల్సిందే !!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** 2018 సంవత్సరంలో అనంతపురం జేఎన్టీయూ సమీపంలో ఎస్బిఐ బ్యాంకు లో భారీ దొంగతనం జరిగింది. ఈ దొంగతనంలో ముఖ్యపాత్ర పోషించిన మోస్ట్ వాంటెడ్ దొంగ గజరాజు సింగ్ మీనా అప్పట్నుంచి ఇప్పటివరకు దొరకలేదు ఆ కేసులో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ పంపించారు. పోలీసులు ఆ కేసులో ఇంకా పెండింగ్లో ఉన్న ముగ్గురు దొంగలు ఇప్పటివరకు దొరకలేదు. తాజాగా హిందూపురం సమీపంలోని బ్యాంకులో దొంగతనం కేసులో దొంగలను విచారణ నేపథ్యంలో 2018లో దొంగతనం కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న గజరాజు సింగ్ మీనా కోయంబత్తూర్ లోని, జైల్లో ఉన్నట్టు గుర్తించారు.. వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు. చాకచక్యంగా వ్యవహరించి పూర్తిస్థాయిలో కూపీ, లాగి ఆ కేసులో పెండింగ్ లో ఉన్న ముద్దాయిల లిస్టులో గజరాజు సింగ్ మీనా,ఉన్న నేపథ్యంలో పీటీ వారంటీ తీసుకొని కోయంబత్తూర్ కు వెళ్లి గజరాజు సింగ్ మీనా ను అనంతపురం కోర్టులో సబ్మిట్ చేశారు. వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు. అనంతపురం కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. పూర్తి స్థాయిలో కస్టడీకి తీసుకొని అప్పట్లో దొంగతనం కేసులో ఇంకా మిగిలిన ముద్దాయిలను ఇంకా ఎక్కడైనా దొంగతనం చేశారా,, అనేదానిపై పూర్తిగా కస్టడీకి తీసుకొని వన్ టౌన్ పోలీసులు విచారించే అవకాశం ఉంది. దొంగలు ఎక్కడున్నా , ఏ కలుగులో ఉన్న ,ఏ మూల దాక్కున్న, పోలీసులకు కచ్చితంగా దొరికి తీరాల్సిందే అని ఈ విషయం పూర్తిగా స్పష్టం అవుతుంది.

## హిందూ స్మశాన వాటికలో
## కంప చెట్లు తొలగించాలని వినతి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన హిందూ స్మశాన వాటిక విపరీతమైన కంప చెట్లు పెరిగి అధ్వానంగా తయారైందని, తక్షణమే వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజన్ కమిటీ సభ్యులు కొకుంట్ల రవి, వార్డు సభ్యులు ఎం రామాంజనేయులు, చేజాల ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ను కోరారు. సోమవారం సంబంధిత వినతి పత్రాన్ని మానిటరింగ్ కమిటీ సభ్యులు కొకుంట్ల రవి పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారు వెలిగొండకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న హిందూ స్మశాన వాటికలో వేపుగా కంపచెట్లు పెరిగిపోవడంతో తరచూ అంత్యక్రియలు జరిపేందుకు తీవ్రమైన ఇబ్బందులు నెలకొన్నాయని గుర్తు చేశారు. పాడె తీసుకెళ్లే క్రమంలో అడుగు తీసి అడుగు వేసేందుకు వీలులేని విధంగా కంప చెట్లు దర్శనమిస్తున్నాయని వాపోయారు. ముఖ్యంగా విజయదశమి పండుగ సందర్భంగా హిందువులు తమ పెద్దలకు పూజలు చేయాల్సి ఉంటుందని, కంప చెట్లు అక్కడున్న సమాధులు గుర్తుపట్టలేనంతగా పెరిగిపోయాయని, ఎవరి సమాధి ఎక్కడుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే హిందూ స్మశాన వాటికలో చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ను కోరారు.

## ఎమ్మెల్యే అమిలినేనిని ఘనంగా సన్మానించిన బాల లోకేష్ యాదవ్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ ఐ డి ఎస్) రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన లోకేష్ యాదవ్ అనంతపురం పట్టణంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని ఘనంగా గజమాలతో సన్మానించి, పార్టీ కోసం పనిచేసినందుకు తనను గుర్తించి రాష్ట్ర డైరెక్టర్ పదవి అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సదా ఋణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో కలసి ముఖ్యమంత్రి సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని





**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ కోసం జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ 80ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేయబోవు బహిరంగ సభ కోసం స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్ సవితమ్మ జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో కలసి పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

## భక్తులకు మజ్జిగ, ప్రసాదం పంపిణీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలో జరిగిన వినాయక నిమజ్జనం పాల్గొన్న భక్తులకు రెడ్డివారి పాలెం కు చెందిన బుచ్చన్న గారి శ్రీరంగ సిబిఎస్ ప్రవీణ్, చింతలయ్య గారి యోగి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, ప్రసాదం పంపిణీ చేశారు. భక్తుల దాహం తీర్చారు. గణనాధుని ఆశీస్సులు పొందారు. యువకులు ఇరువురు తమ తల్లిదండ్రుల ఆదేశాలను అనుసరించి భక్తి కార్యక్రమాలు పాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సిబి మధు, రుక్మిణి, సింధు, రాజి, అమ్మిశెట్టి విజయ్, సీసీ రంగయ్య, స్వర్ణ, నడిపి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది సాయి ప్రసాద్ పట్ల దురుసుగా ప్రవర్తించి, అవమానించిన

# అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్‌ను సస్పెండ్ చేయాలి..

**అనంతపురం న్యాయవాదుల డిమాండ్..**

**రెండు రోజుల పాటు కోర్టు విధుల బహిష్కరణ.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ఈనెల 29 వ తేదీ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం వద్ద న్యాయవాది సాయి ప్రసాద్ ను,అడ్డుకోవడమే కాకుండా దురుసుగా ప్రవర్తించి, చేయి చేసుకునీ బలవంతంగా ఈడ్చుకెళ్లి స్టేషనుకు తరలించడం పట్ల అనంతపురం న్యాయవాదుల సంఘం, తీవ్రంగా ఖండించింది. దీనికి నిరసనగా అనంతపురం జిల్లా కోర్టుల్లో రెండు రోజుల పాటు విధులు బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదులు తీర్మానించారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. గురుప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంకట్రాముడు, సీనియర్ న్యాయవాదులు బి.నారాయణ రెడ్డి, నరసింహులు, మాట్లాడుతూ.. సమాజంలో గౌరవ ప్రతిష్టలు కలిగిన ఒక న్యాయవాదిని, ఎలాంటి నేరం చేయకుండానే ఒక నేరస్తుడిలా బలవంతంగా ఈడ్చుకెళ్ళి పోలీస్ స్టేషనుకు తరలించడం చాలా దారుణమన్నారు. ఈ ఘటనలో న్యాయవాది సెల్ ఫోన్ కూడా ధ్వంసం కావడం జరిగిందన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ చేయాలని ప్రభుత్వం చెబుతున్నా, పోలీసులు మాత్రం సమాజంలో ఆవిధంగా ప్రవర్తించడం లేదన్నారు. న్యాయవాది సాయి ప్రసాద్ పట్ల అమానుషంగా ప్రవర్తించిన టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్, ఎస్సైలు, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలనీ న్యాయవాదులు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రైవేటు కంప్లయింట్ వేసి, ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ధర్మ సింగ్ నాయక్, సీనియర్ న్యాయవాదులు భీమన్న, ఇటికె నల్లప్ప, గోవిందరాజులు, వరప్రసాద్, ఆదిశేష రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేస్తా!!

**మైనార్టీ సెల్ కన్వీనర్ మహబూబ్ బాషా**

**అవకాశం ఇచ్చిన నైలుకు కృతజ్ఞతలు**



సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపే లక్ష్యంగా, తనకు బికేఎస్ వైసిపి మండల మైనార్టీ సెల్ కన్వీనర్ గా అవకాశం ఇచ్చినందుకు రుణపడి పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని మహబూబ్ భాషా అన్నారు. బికేస్ వైసిపి మండల మైనార్టీ సెల్ కన్వీనర్ గా ఎంపికైన భాష మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో మండలంలో మైనార్టీ సెల్ బాధ్యతలను అప్పగించడం పై సంతోషంగా ఉందన్నారు. తన ఎంపికకు కృషి చేసిన బికేఎస్ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, తమ ప్రియతమ నేత సింగనమల ఇంచార్జ్ డాక్టర్ సాకే శైలజనాథ్ కు రుణపడి ఉంటామని అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం అరవకూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంను తెదేపా నాయకులు చేపట్టడం జరిగింది..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.. అదేవిధంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. తొలగించబడిన వికలాంగ పింఛన్లు మరలా పునరుద్ధించినందుకు ఆర్థిక మంత్రి కూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అరవకూరు టీడీపి నాయకులు పింఛన్ లబ్ధదారులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



విడపనకల్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన కౌలు రైతు చట్టాన్ని అమలు చేసి, కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని కౌలు రైతు సంఘం ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ముష్టూర్ వెంకటేశులు డిమాండ్ చేశారు. మండలంలోని వేల్పుమడుగు గ్రామంలో సోమవారం నియోజకవర్గ కార్యదర్శి ఆధ్వర్యంలో కౌలు రైతుల సమావేశాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 200గుర్తింపు కార్డులు కలిగిన కౌలు రైతులందరికీ బ్యాంకులు పంట రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా దుర్గప్ప, కార్యదర్శిగా విజయ్, ఉపాధ్యక్షులుగా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా ఓబులేసును ఎంపిక చేశారు. సంఘం సభ్యులుగా సుంకన్న, రామాంజనేయులు, నారాయణస్వామి, ఆంజనేయులు, రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, గంగన్న, గ్రామానికి చెందిన కౌలు రైతులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ గ్రీవెన్స్‌కు మినహాయింపా ?



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతి సోమవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కు ఎక్సైజ్ శాఖ చుట్టపు చూపుగా కూడా హాజరు కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారక వేదిక తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రీవెన్స్ కు అన్ని శాఖల అధికారులు హాజరైతే ఎక్సైజ్ శాఖ గైర్హాజరు కావడంతో వారికి గ్రీవెన్స్ మినహాయింపా అన్న ప్రశ్న అక్కడ తలెత్తింది. తొలినుంచి ఇప్పటివరకు జరిగిన గ్రీవెన్స్ కు ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ, కనీసం సిబ్బంది రాకపోవడం ఏంటని పలువురు స్థానిక తహసిల్దార్ ను ప్రశ్నించిన సందర్భాలు లేకపోలేదు. గ్రామాల్లో నాటు సారా, బెల్టు దుకాణాల నిర్వహణపై ఫిర్యాదులు ఎవరికి ఇవ్వాలని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో జరిగే గ్రీవెన్స్ కు హాజరయ్యే విధంగా తహసిల్దార్ ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## టిడిపి నాయకుడు మృతి



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని ఊటకల్లు గ్రామానికి చెందిన చిన్నపులికొండ (45) అనే టీడీపీ నాయకుడు చికిత్స పొందుతు ఆదివారం సాయంత్రం మృతిచెందారు. గత వారం క్రితం పులికొండ, వేంకటేశు ఇద్దరు కలిసి పని నిమిత్తం ఊటకల్లు నుండి నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంకు ద్విచక్రవాహనంపై వెళ్లి పని ముగించుకోని వస్తుండగా ప్యాపిలి పోలీసు స్టేషన్ సమీపంలో బోలోర వాహనం ఢీ కొనడంతో చిన్నపులికొండ వేంకటేశం తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని స్థానిక అసుపత్రిలో చికిత్స చేయించగా చిన్న పులికొండ పరిస్థితి విషమించడంతో కర్నూలు అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు అయన మృతి చెందారు. మృతినికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఈ సంఘటన పై ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై మధు కేసు నమోదు చేశారు.

## బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్లు పంపిణీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప గ్రామంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,693 పెన్షన్లకు గాను 5177 పంపిణీ చేయడం జరిగిందని 90.94 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.



## విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల వ్యాప్తి పెరిగి విష జ్వరాలు ప్రభలే ప్రమాదం పొంచి ఉందని, దోమల వ్యాప్తి పెరగకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్ తెలిపారు. సోమవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తట్రకల్లు గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ఆదేశాల మేరకు ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి జ్వర బాధితులను గుర్తించి వారి నుంచి రక్తం నమూనాలు సేకరించి, జ్వర బాధితులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉంచరాదని, నీటి నిల్వల్లో దోమల లార్వా వృద్ధి చెంది విష జ్వరాలకు కారణమవుతాయని సూచించారు. గ్రామంలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో అబ్బేట్ ద్రావణాన్ని చల్లించారు. టైఫాయిడ్, కామెర్లు ఇతరత్రా జబ్బులు సోకకుండా కాచి వడపోసిన మంచినీళ్లను మాత్రమే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, సాయంత్రం సమయాల్లో వేపాకు పొగ వేసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు సంపత్ కుమార్, నాగరాజు, ఆశాలు వీరభద్రమ్మ, రుద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## చల్లా లలిత కుమారి సేవలు ఆదర్శనీయం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రధానోపాధ్యాయు రాలుగా చల్లా లలిత కుమారీ పనిచేస్తు తనువును చాలించరని, ఆమె 23వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సి అండ్ ఐ జి యమ్ చర్చ్ లో విశ్వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. ఆమె కూతురు టీచర్ చల్లా విద్యుల్లత, ప్రపల్లిక, ప్రవీణ్, పల్లెపాటి. దీత్య,ప్రో ఇన్ లైన్ జిమ్ నిర్వాహకుడు నవీన్ నిశ్చల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. వినియోగదారుల సంఘ జిల్లా అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, విశ్రాంత జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చింతన్న, జర్నలిస్ట్ లింగప్రసాద్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తు పాఠశాల హెడ్మిష్ట్రీస్ గా వేలాది మంది పిల్లలకు విద్యాబోధనతో పాటు, అనాథ, పేద పిల్లల చదువులకు సహాయం చేసి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు తీసుకోవడం క్రమశిక్షణ మారుపేరైన ప్రధానోపాధ్యాయులు పాల్ రాజు, మెర్సీ రాణిలతో కలసి పనిచేసిన లలిత కుమారీ సేవలు విద్యా రంగానికి ఎనలేనివి అని కొనియాడారు. ఆమె భర్త, కుమారులు, కుమార్తెలు సామాజిక సేవలో ఉండడం విశేషం అని కొనియాడారు. ఆమె సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్స్ ఐసయ్య, డివిన్ పాల్, ఆమె పెద్ద కుమారుడు పిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, ఓబుళరాజు, చర్చ్ సంఘ పెద్దలు రోజ్జీ రాజేష్, అర్జర్ బాబు, బంగ్లా ప్రసాద్, జోసెఫ్ కిశోర్ సునీల్, టీచర్ భాస్కర్, శోభా రాణి, శాంతఐసయ్య, అడ్వకేట్ పరిపూర్ణ, సెలిన చౌదరి, వినయ, డాక్టర్స్ హర్షిణి, నివేదిత చౌదరి, నిహారిక చౌదరి, ప్రెస్కిలా, శాంతి తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు, ఘనంగా శ్రద్ధాంజలి అర్పించారు.

**కదిరి పురపాలక సంఘం**

**బహిరంగ వేలము ప్రకటన**

పట్టణము నందు ఉన్నటువంటి ప్రతి చికెన్ షాపు (దాదాపు 100 చికెన్ షాపులు) నుండి వెలువడుతున్న చికెన్ వేస్టును ఒక సంవత్సరము పాటు అనగా తేది: 10.09.2025 నుండి తేది: 09.09.2026 వరకు సేకరించుకొనుటకు గాను తేది: 08.09.2025 న సోమవారము సాయంత్రం 4:00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును. వేలములో పాల్గొను వారు కమీషనరు, కదిరి పురపాలక సంఘము వారి పేరుపై రూ.2.00 లక్షలు డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి వేలము నందు పాల్గొనవలెను. ఏదైనా అనివార్య కారణములు వలన వేలమును రద్దుపరుచుటకు లేదా వాయిదా వేయుటకు కమీషనరు వారికి పూర్తి అధికారము కలదు.

(పూర్తి వివరముల కొరకు కార్యాలయ పనివేళల యందు ఫోన్ నెం. 8121200845 కు సంప్రదించగలరు.)

కమీషనర్/-
కదిరి పురపాలక సంఘం.



# పింఛన్ల పంపిణీపై వైకాపా విషప్రచారం

**అర్హత ఉన్న మరింతమందికి కొత్త పింఛన్లు**

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అర్హులై ఉండి కూడా ప్రభుత్వం పింఛన్లు తొలగిస్తోందని వైకాపా విషప్రచారం చేస్తోందని, వైకాపా విషప్రచారం నిజం కాదనే విషయాన్ని తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలో 9వ వార్డులో సోమవారం ఆయన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల విషయంలో అనేక పిర్యాదులు అందడంతో వాటిని పరిశీలించేందుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత అర్హులందరి పింఛన్లు కొనసాగించడం జరుగుతోందన్నారు. అయితే ఈ విషయాన్ని వైకాపా కప్పి పెట్టి అర్హుల పింఛన్లు కూటమి ప్రభుత్వం తొలగిస్తోందని దుష్ప్రచారానికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. అర్హత ఉన్న మరికొంత మందికి సామాజిక పింఛన్లు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చారని ఎమ్మెల్యే కొనియాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 వసంతాలు పూర్తి చేసుకున్నందుకు ముఖ్యమంత్రికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జులు పొరాళు గౌరి, పొరాళు పురుషోత్తం, పసుపులేటి నాగరాజు, గాజుల వెంకటేశులు, కేపీ దొడ్డి నాగరాజు, నాయకుల తిప్పేస్వామి, బూదూరు తిప్పేస్వామి. పొరాళు ధనార్జున రామాంజినేయులు, కపిల్, పైతోట అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**పెన్షన్‌లపై వైసీపీ దుష్ట ప్రచారం మానాలి**

**కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూరాకులపల్లి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సోమవారం లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెన్షన్ లపై దుష్ట ప్రచారం చేస్తూ ప్రజలను మబ్బు పెట్టడం మానుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచడం చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై అబాండరాలు వేస్తున్నారని వైసిపి నాయకులపై ఆయన మండిపడ్డారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి మా ముఖ్య ఉద్దేశం అన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే అన్నారు. వికలాంగుల పెన్షన్లు తొలగించామని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు దుష్ట ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం కంబదూరు మండల నాయకులతో కలిసి ప్రతి ఇంటికి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసి, మీ గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన నా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న, తహసిల్దార్ బాలకిషన్, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ కొత్త మిద్దెల వెంకటేశులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్‌తో విద్యుత్ సమస్యలకు సెలవు..

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**శింగనమల,మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద అనంతపురం జిల్లాలోనే మొట్ట మొదటి ఆదర్శ గ్రామంగా గుమ్మేపల్లి ఎంపిక చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం, అధిక వ్యయం లేకుండా ప్రధానమంత్రి సోలార్ ఘర్ యోజన పథకం అమలును కేంద్రలోని కూటమి ప్రభుత్వం చేయడం చాలా ఏంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా గ్రామ పంచాయితీలోని అన్ని గృహాలకు, విద్యుత్ వీధి దీపాలు, ప్రభుత్వ కార్యాలయాలు,రాబోయే రోజుల్లో రైతులు వ్యవసాయం కోసం ఉపయోగించే విద్యుత్ మోటార్లుకు తదితర విద్యుత్ వినియోగం స్థానంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు కావడంతో ఇదే రోజు ఈ చిన్న గ్రామంలో సోలార్ ప్రాజెక్టు ప్రారంభించడం కూడా చాలా సంతోషదాయకమని అన్నారు. శింగనమల నియోజకవర్గ పరిధిలోని గుమ్మేపల్లి పంచాయితీని పైలట్ ప్రాజెక్టు గా ఎన్నిక చేసిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,అనంతపురం ఎంపీ లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, సర్పంచ్ దేగల లలితమ్మ, ఎంపీడీఓ భాస్కర్ ,టిడిపి నాయకులు గోరంట్ల మారుతీ నాయుడు,సొసైటి బ్యాంక్ ఛైర్మెన్ గుర్రం లక్ష్మీనారాయణ,నిదనవాడ చెంద్రాయుడు,మాసుల చంద్రమోహన్,ఉల్లికల్లు రంగారెడ్డి, ఆయకట్టు ఛైర్మెన్ సత్యనారాయణ, దేగల శ్రీనివాసులు, ఓబయ్య, బిజెపి మండల అధ్యక్షుడు ఓబిరెడ్డి,కొయగూర పెద్దన్న,వెంకటేష్ ,దండు విజయ్ కుమార్,కురుబ ఓబులపతి,వడ్డే రామాంజనేయులు, దేగల హరీష్,దేగల కిరణ్,ఎరిస్వామి, రహంతుల్లా, అనంత చౌదరి, లోలురు నారాయణస్వామి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు, కార్యకర్తలు, గుమ్మేపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# దుర్గంలో ఏ ఇంటికి వెళ్ళినా జగనన్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోంది

**మలయనూరులో మా కార్యకర్తకు చెక్కు పంపిణీకి వెళితే కారులో అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారు**

**కారులో అడ్డుకుంటే కాళ్లు ఉన్నాయి కదా అని మా కార్యకర్తలు వెంట నడిచి వెళ్లాను - మాజీ ఎంపీ తలారి రంగయ్య**

**అభివృద్ధిని అభినందిస్తాం... అరాచకాలు చేస్తే అడ్డుకుంటాం**

**ప్రశ్నిస్తే తమపై సంస్కార హీనంగా మాట్లాడారాని, తెదేపా నాయకులపై విరుచుకుపడిన మాజీ ఎంపీ తలారి రంగయ్య**

**స్టాంపు దందాపై అధికార పార్టీ నాయకులు నోరు మెదపరు ఏమి?**

**కళ్యాణదుర్గం ఎమ్మెల్యే వేసిన రోడ్లు, బోర్లు ఎక్కడైనా ఉన్నాయా?**

**సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అందరికీ అందాయా? కూటమి నాయకులపై ధ్వజమెత్తిన మాజీ ఎంపీ తలారి రంగయ్య**

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజవర్గంలో ఏ ఇంటికి వెళ్లిన జగనన్న లబ్ధిదారులే కనిపిస్తున్నారంటూ మాజీ ఎంపీ తలారి రంగయ్య వ్యాఖ్యానించారు. కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని ఒంటిమిది గ్రామంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో జిల్లా ఇంచార్జ్ అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, ఇంచార్జ్ నరేష్ రెడ్డి ఉమామహేశ్వర్, తిప్పే స్వామి బాబు సుడిటి మోసం గ్యారెంటీ అనే సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కళ్యాణదుర్గం అభివృద్ధిని అభినందిస్తాం. నేను సంస్కారంగా మాట్లాడితే తెదేపా నాయకులు సంస్కార హీనంగా మాట్లాడారాని తెదేపా నాయకులపై కళ్యాణదుర్గం వైసీపీ తలారి రంగయ్య ఘాటుగా ప్రశ్నించారు. ఎక్కడ అభివృద్ధి జరుగుతుందో ఎమ్మెల్యేకే తెలుసు అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కులం లేదు మతం లేదు అంటూ అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత ఒక్క వైసీపీ అధినాయకత్వనికి చెల్లుతుందన్నారు. ఇప్పుడు ఉండే ముఖ్యమంత్రి కేవలం తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు చేయాలని ఆలోచించడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా స్టాంపు దందాపై అధికార పార్టీ నాయకులు నోరు మెదపడం లేదంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలో మీరు సొంత నిధులతో బోర్లు వేసి ఉంటే ఆ నీరే తాగుతా మన్నారు. వీడియోలు తీసి ప్రజలను మభ్యపెట్టి, సురేంద్రబాబు కళ్యాణదుర్గంలో నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందని ప్రజలకు నాయకులకు అబద్ధాలే తప్ప అభివృద్ధి లేదన్నారు. మల్లనూరు గ్రామంలో కార్యకర్తకు చెక్కు పంపు నీకు వెళుతుంటే అధికారులను అడ్డపెట్టి, కార్ లోని అడ్డగించారు అనే ఘనత కూడా ఎమ్మెల్యే కే దక్కింది అన్నారు. ఎమ్మెల్యేగా, కాంట్రాక్టర్ గా, శ్రీమంతుడిగా కళ్యాణదుర్గం అభివృద్ధి చేస్తే అభినందిస్తామన్నారు. అభివృద్ధిని అడ్డుకోము, అరాచకాలు చేస్తే సహించమని తెలుగుదేశం ఎమ్మెల్యేకు కళ్యాణదుర్గం వైసీపీ ఇంచార్జ్ తలారి రంగయ్య ఘాటుగా విమర్శలు చేశారు. కార్యక్రమంలో బిక్కి హరి, గొల్ల సూరి సత్తి, వైసీపీ నాయకులు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కదిరిదేవరపల్లి తిరుపతి రైలు పాక్షిక రద్దు

**కళ్యాణదుర్గం స్టేషన్ మేనేజర్**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణ ప్రజలకు రైల్వే స్టేషన్ మాస్టర్ వారి విజ్ఞప్తి. బళ్లారిలో రైల్వే స్టేషన్ లో మరమ్మత్తులు కారణంగా 02.09.2025 తిరుపతి నుండి బయల్దేరి ట్రైన్ నెంబర్ 57405 తిరుపతి ు కదిరిదేవరపల్లి ప్యాసింజర్ రైలు గుంతకల్ వరకు వచ్చును. 03.09.2025 కదిరిదేవరపల్లి నుండి మొదలయ్యే కదిరిదేవరపల్లి ు తిరుపతి ప్యాసింజర్ రైలు గుంతకల్ నుంచి మొదలవును అనగా కదిరితేవరపల్లి నుంచి గుంతకల్ మధ్యలో పాక్షికంగా రైలు కేవలం మూడవ తారీకును ఒక్కరోజు రద్దు చేయబడినది. దీన్ని ప్రయాణికులు గమనించవలసిందిగా రైల్వే సిబ్బంది తెలియజేశారు.

## పంట కోత ప్రయోగాలను జాగ్రత్తగా నిర్వహించండి

**తహశీల్దార్ అనిల్ కుమార్**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో సాగు చేసిన వివిధ పంటలపై నిర్వహించే పంట కోత ప్రయోగాలను జాగ్రత్తగా నిర్వహించాలని వీఆర్వోలకు మరియు వ్యవసాయ సిబ్బందికి సూచించారు. పంట కోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యతను మరియు నిర్వహించే పద్ధతిని ఏ ఎస్ ఓ మమత వివరించారు. మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియను ఈ నెల 30వ తారీకు లోపు ప్రతి ఎకరమును ఈ క్రాప్ బుకింగ్ నందు నమోదు చేయాలని ఆదేశించారు. పంట నమోదు పై ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, ఏఎస్ ఓ మమత, వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## పెన్షన్ మార్చ్‌కు మద్దతుగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

అనంతపురం సిటీ మేజర్ న్యూస్: విజయవాడలో జరుగుతున్న సిపిఎస్ వద్దు ఓపిఎస్ కావాలని చెప్పి భారీ ఎత్తున జరుగుతున్న నిరసన ప్రదర్శనకు మద్దతుగా అనంతపురం జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక తరఫున అనంతపురం నగరంలో సిపిఎస్ వద్దు ఓ పి ఎస్ ముద్దు ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ఓపిఎస్ స్కీమ్ కొనసాగించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2004 అంటే ముందు ఉన్నటువంటి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ని తిరిగే ప్రారంభించి ఉద్యోగుల యొక్క రిటైర్మెంట్ తర్వాత వారి యొక్క ఆరోగ్య అవసరాలకు కానీ కుటుంబ పోషణకు గాని ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా ఉండేటటువంటి పాత పెన్షన్ పథకాన్ని తిరిగి రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని, ఉద్యోగులందరికీ కూడా ఇది వర్తించే విధంగా ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా ఈ సిపిఎస్ వద్దు ఓ పి ఎస్ ముద్దు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సచివాలయ ఉద్యోగ జేఏసీ నేతలు డి.సుధాకర్. వీ. లక్ష్మీనారాయణ, శివశంకర్, వీరనారప్ప మల్లికార్జున, సిరాల చంద్ర,,రామకృష్ణ, మంజునాథ్, జానకి రమేష్, మారుతి ప్రసాద్. పర్వత రెడ్డి,తులసి రామ్, హారతి, సావిత్రి బాయ్, రెహనా, జబీనా, సమీనా, కృష్ణారెడ్డి, సందీప్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు

## గుల్జార్ పేటలో వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలంపాట రూ.1.15లక్షలు

### – వేలంలో సొంతం చేసుకున్న వినోద్ కుమార్ రెడ్డి



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని గుల్జారిపేటలో ముస్లింలు హిందువులు కలిపి వినాయక విగ్రహ ఏర్పాటును అత్యద్భుతంగా ఏర్పాటుచేసి నిమజ్జన్న కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలంపాట జరిగింది ఎన్నడూ లేనివిధంగా 1,15 వేల రూపాయల వేలంపాటను పాడి వినోద్ కుమార్ రెడ్డి లడ్డును సొంతం చేసుకున్నాడు.

## హర్యానాలో జరిగే మేయర్ల సదస్సుకు అనంత మేయర్ వసీంకు అవకాశం

### సెప్టెంబరు 2,3వ తేదీల్లో సదస్సు



అనంతపురం, మేజర్ న్యూస్ : అఖిల భారత స్థాయిలో హర్యానాలో జరిగే అఖిల భారత మేయర్ల సదస్సుకు ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం కు ఆహ్వానం అందింది. సెప్టెంబరు 2, 3 తేదీల్లో హర్యానాలోని కర్నాల్ లో ఆల్ ఇండి యా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 53వ వార్షిక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశమునకు భారతదేశం లోని వివిధ రాష్ట్రాల్లోని మేయర్లు హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అనంతపురం మేయర్ వసీం తో పాటు కర్నూలు మేయర్ రామయ్య కు అవకాశం వచ్చింది. ఈ సమా వేశానికి హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్, భారత ప్రభుత్వ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, హర్యానా ప్రభుత్వం పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కూడా హాజరవుతున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి హాజరవుతున్న మేయర్ల సదస్సుకు అనంతపురం ప్రథమ పౌరుడిగా నాకు అవకాశం దక్కడం చాలా ఆనందంగా ఉందని మేయర్ వసీం పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల్లోని నగరాల్లో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త ఆలోచన విధానాలను అనంతపురం నగరంలో అమలు చేయడానికి ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని మేయర్ వసీం ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ సిద్ధి బుద్ధి సమేత విశ్వ వినాయక స్వామివారి కళ్యాణోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో శ్రీ విశ్వ వినాయక సేవా సమితి కోట యువత ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా అంగరంగ వైభవంగా శ్రీ సిద్ధి బుద్ధి సమేత విశ్వ వినాయక వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తాదులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జెపి కె రాము, టిడిపి నాయకులు మంగేష్, మోద శివ, పలువురిని శ్రీ విశ్వ వినాయక సేవా సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోట ప్రజలు, వినాయక సేవా సమితి సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మంత్రి వర్గంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నా

### – రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐదేళ్ల పాటు మంత్రిగా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలైన సందర్భంగా ఆమె అనంతపురంలో సంబరాలు చేసుకున్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తైందని.. తెలుగు నేలపై 4 సార్లు సీఎంగా పనిచేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇది రానున్న రోజుల్లో ఎవరూ సాధించలేని ఘనత అన్నారు. తన జీవితంలో ఎన్నో సంక్షోభాలు, అవరోధాలు ఎదుర్కొని నిలబడ్డారని.. పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలు చూసినా ఆయన చాణిక్యతతో మళ్లీ విజయాల్ని అందించారన్నారు.. హైదరాబాద్ లాంటి మహానగరానికి అంత కీర్తి ఉందంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు. ఆరోజు హైటెక్ సిటి నిర్మించకపోయి ఉంటే.. హైదరాబాద్ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. మొదటి నుంచి యువత కొత్త మార్గంలో వెళ్లేలా చూస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నపిల్లాడి దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ చంద్రబాబే స్ఫూర్తిగా ఉంటారన్నారు. టెక్నాలజీతో ఏమైనా సాధించవచ్చని మొదటి నుంచి నమ్మారని.. ఇప్పుడు వ్యవసాయంలోకి కూడా టెక్నాలజీని తీసుకొచ్చి కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు. ఆ రోజు డ్రిప్పు, స్ప్రింక్లర్లను రాష్ట్రానికి పరిచయం చేశారని.. ఇప్పుడు డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇలా అనేక నిర్ణయాలు, అంశాలు ఆయన నుంచి స్ఫూర్తి పొందానన్నారు. తనను రాజకీయంగా ప్రోత్సహించిన ఆయన.. ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలిచారన్నారు. రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు గురువు లాంటి వారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కఠినంగా శిక్షించాలి

### – నగరంలో బిజెపి నాయకులు నిరసన, జిల్లా ఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బీహార్ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఓటర్ వికాస్ యాత్రలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృ మూర్తి స్వర్గీయ హీరాబిన్ మోడీ ను దూషిస్తూ అనుచిత, అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం బిజెపి ఆధ్వర్యంలో నగరంలో స్థానిక గడియార స్తంభం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సప్తగిరి సర్కిల్ రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి , సెల్ స్టేట్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మాతృమూర్తి నిరుపేద కుటుంబంలో జీవితం గడిపినప్పటికీ వారి పిల్లలను ఉన్నతమైన విలువలతో పెంచారన్నారు. ఆ మాతృమూర్తి నేర్పిన విలువలతో కూడిన జీవన విధానం వల్లనే నరేంద్ర మోడీ ప్రధానమంత్రి స్థాయికి చేరుకోగలిగారన్నారు. అలాంటి ఉన్నతమైన మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, రాజకీయ ప్రయోజనాల కోసం కించపరచడం అనేది భారతీయ సంస్కృతికి విరుద్ధమన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రజలలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగాను, ప్రజల భావోద్వేదాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. తక్షణమే రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై తక్షణం దర్యాప్తు ప్రారంభించి, పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీదేవి, సీనియర్ నాయకులు రత్నమయ్య, అల్లాడి రామచంద్రయ్య, జగన్మోహన్, లలిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, మారుతి గోవింద్, జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, నారాయణరెడ్డి, మల్లీశ్వరి, అరుణ రెడ్డి, చైతన్య, సౌభాగ్య, కరణం మల్లేశ్వరి, విజయలక్ష్మి, చంద్రకళ, ప్రత్యూష పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉనికిని చాటుకోవడానికి రప్పా రప్పా డైలాగులు

### – వైసీపీపై మంత్రి సవిత ఫైర్ – ప్రజలకు న్యాయం చేసేపార్టీ టిడిపి : మంత్రి సవితమ్మ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తమ ఉనికి చాటుకో వడానికి రప్ప రప్ప అంటూ డైలాగులు చెప్తున్నా రని మంత్రి సవిత మండిపడ్డారు. సోమ వారం సోమందేపల్లి మండలం బ్రాహ్మణ పల్లిలో మంత్రి కవితమ్మ పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధులు, వితంతు వులు, వికలాంగులకు మంత్రి పింఛన్లు అందించి, కూటమి ప్రభుత్వం ఎలా ఉంది.. ప్రతి నెల మీకు పెన్షన్ వస్తున్నాయా అంటూ అడిగి తెలుసుకోవడం జరిగింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందు కెల్తోందని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ దారులకు ప్రతినెల 1వ తేదీన ఇళ్ల వద్దకే వెళ్లి 4000 రూపాయ లు పింఛన్ అంది స్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో చంద్రబా బు నాయుడు సక్సెస్ అయ్యారని, మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ తో పాటు ఉచిత బస్సు పథకం అమలు చేశారని, తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద విద్యార్థులు తల్లుల ఖాతాలలో జమచేసా మన్నారు. అటు పోలవరం పనులు పూర్తిచేస్తూ ఇటు ఆంధ్రప్రదేశ్ ని అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకె ళ్తున్నారున్నారు. రానున్న రోజుల్లో కీయా తరహా పరిశ్రమలు మరెన్నో ఆంధ్రప్రదేశ్ కు రానున్నాయని, కృష్ణా జలాలను కుప్పం వరకు తీసుకెళ్లి ప్రతి ఎకరం కృష్ణా జలాలతో తడిచేలా చేసిన ఘనత మా నాయకుడు దక్కు తుందన్నారు. వైసీపీ పార్టీ లేనిపోని రాద్ధాంతాలు చేస్తూ, వికలాంగులకు పెన్షన్లు తీసేసామంటూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తు న్నారని, వారు చేసే ప్రతి విమర్శ అపార్థం అనడానికి నిదర్శనం ధర్మవరంలో జరిగిన సంఘటన అన్నారు. చెయ్యి ఉన్న ఓ వ్యక్తి చేయలేకుండా వీడియో చేస్తూ తన పెన్షన్ పీకేసారంటూ కూటమి ప్రభుత్వం మీద ఆ వాస్తవాలు పోస్ట్ చేశారని, మరుసటి రోజే ఆ వ్యక్తి మద్యం తాగుతూ చిందులేస్తూ వీడియో బయటకి రావడంతో అతని వికలాంగుడు కాదని పోలీసులు గుర్తిం చాలని, ఈ విష యంలో ధర్మవరం పోలీసులను అభినం దించాలన్నారు. మంత్రి, వైసీపీ ఎన్ని సినిమా డైలాగులు చెప్పిన వినే వారు ఎవరు లేరని, కూటమి ప్రభుత్వానికి ఎదురు లేదని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్ గా సీఎం చంద్రబాబు నాయుడు నిలబెడ తారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుపాలన
# దేశానికే ఆదర్శం

**ఆయన నడిచే దారి మాలాంటి యువతకు మార్గదర్శనం**
**సీఎంగా చంద్రబాబు 30ఏళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు**
**- పరిటాల శ్రీరామ్**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడు చెరగని ముద్ర వేశారని.. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు సీఎంగా పదవి చేపట్టి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నాయకుల సమక్షంలో శ్రీరామ్ కేక్ కట్ చేశారు. కంగ్రాట్స్ సీఎం సర్ అంటూ నాయకులు నినాదాలు చేశారు. ధర్మవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల తరుఫున శ్రీరామ్ ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఒక సామాన్య రైతు బిడ్డగా పుట్టి.. విద్యార్థి దశ నుంచే పోరాటాలతో రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. రాజకీయాల్లో రాణించడం కష్టంగా ఉన్న ఆ రోజుల్లోనే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు. దీనికి ప్రధాన కారణం ఆయన ముందు చూపు, ఆలోచన పరిజ్ఞానం, రాజకీయ చతురతతో పాటు అభివృద్ధిపై ఆయనకున్న విజన్ అని శ్రీరామ్ అన్నారు. ఇన్నేళ్ల పాటు పార్టీ సమర్థవంతంగా నడపటంతో పాటు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారంటే రాష్ట్రంలో ఈ ఘనత భవిష్యత్ లో కూడా ఎవరికీ ఉండదన్నారు. ఆరోజు హైటెక్ సిటీ నుంచి నేటి అమరావతి, పీ4 వరకు ఆయన తీసుకున్న నిర్ణయాల్లో ప్రతిదీ సంచలనమేనన్నారు. విమర్శలు చేసిన నోళ్లు మూత పడేలా ఆయన పాలన సాగించి చూపించారన్నారు. ఆయన విద్యార్థి దశ నుంచి సాగించిన ప్రయాణం.. మా లాంటి యువతకు ఆదర్శం అన్నారు. ఆయన మరో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ముందుకు నడిపించే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలని శ్రీరామ్ కోరుకున్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి నిత్యావసర సరుకులు పంపిణీ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : వెంకట తిమ్మాపురం గ్రామానికి చెందిన నారాయణకి 3 సంవత్సరాల నుంచి పక్షవాతం, వారి కుమారుడు రాజుకి కిడ్నీ ప్రాబ్లం వల్ల ఆర్థిక పరిస్థితి బాగాలేదని సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే రక్త బంధం ట్రస్టు రజిని ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ వాసులు బండారు సూర్యనారాయణ ఆర్థిక సహకారంతో ఒక నెలకు సరిపడే సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతా లోకేష్ మాట్లాడుతూ ఈరోజు నారాయణ, రాజు, వారి కుటుంబ పరిస్థితి చూసి చాలా బాధగా అనిపించింది. సమాజ శ్రేయస్ కోసం మా మిత్రులు బండారు సూర్యనారాయణ తన వంతు గా సహకారం సరుకులు సహాయం గా అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. కన్నా వెంకటేష్ మాట్లాడుతూ నారాయణ, రాజు వారి కుటుంబ పరిస్థితి చాలా బాధ కలిగించింది. ఇంకా ఎవరైనా దాతలు దయ చూపి వారి కుటుంబానికి సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, చిప్పల చంద్రశేఖర్, హేమలత, శ్రీలత, కన్నా వెంకటేష్, లక్ష్మణ్, అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్‌గా సాయి కృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ ఇన్చార్జిగా ఎం సాయి కృష్ణ పదవీ బాధ్యతలను స్వీకరించారు. వీరు ఇదే పురపాలక సంఘ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా విధులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతమున్న కమిషనర్ ప్రమోద్ కుమార్ పదవీ విరమణ ఆగస్టు 31వ తేదీకి ముగియడంతో, వారు ఇన్చార్జి బాధ్యతలను సాయి కృష్ణకు అప్పగించడం జరిగింది. తదుపరి ఇంచార్జ్ కమిషనర్ పురపాలక సంఘ కార్యాలయంలోని అధికారులకు సిబ్బందికి సమావేశాన్ని నిర్వహించి, పురపాలక సంఘ కార్యాలయంలోని సమస్యలను పరిష్కరించే విధంగా అందరూ కృషి చేయాలని వారు తెలిపారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయములోని అధికారులు, సిబ్బంది సాయి కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఖర్చు చూడటం లేదు

**-మెరుగైన వైద్య సేవలతో పాటు..సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తోంది**
**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-5మందికి రూ.2.76లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చులు చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 5మందికి 2లక్షల, 76వేల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. కష్ట సమయంలో తమకు సాయం అందించినందుకు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరకీ మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడైనా ఆరోగ్య శ్రీ వర్తించని పక్షంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఎంతో మందికి ఈ సాయం అందిందన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలను ఏర్పాటు చేస్తాం

**-మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి**

రాప్తాడు మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు అందించిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు , మాజీ మంత్రి దివంగత నేత పరిటాల రవీంద్ర విగ్రహాలను రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెదేపా మండల ఇన్చార్జి ధర్మోరపు మురళి మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు , ఈ సందర్భంగా సోమవారం మండల తెదేపా నాయకులతో కలిసి విగ్రహాల ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తుంది

**రామ్మూర్తి నాయుడు**
**ఉచిత కళ్ళజోడును పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నాయకులు..**




**రామగిరి మేజర్ న్యూస్:** ఇటీవల స్వర్గీయ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా రామగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కీర్తిశేషులు పరిటాల రవీంద్ర మరియు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ సందర్భంగా జరిగిన రక్తదానం మరియు బెంగళూరు రామయ్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం లో భాగంగా ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.
అందులో భాగంగా సోమవారం రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద వైద్య సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో" ఉచిత కళ్ళజోడు"పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాప్తాడు నియోజకవర్గం లో అనేక ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎస్. ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు కె. విశ్వనాథ్, యూనిట్ ఇన్చార్జి గుర్రం శ్రీనివాసులు, నసనకోట రామాంజనేయులు, చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధల నడుమ నిమజ్జనోత్సవాలు



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో గత మూడు రోజులుగా వరుసగా జరిగిన గణపతి నిమజ్జనోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో వేలాది మంది హైందవ భక్తులు తమ గణేశ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, ధర్మవరం చెరువు లో నిమజ్జనం చేశారు. ఈసారి నిమజ్జన మహోత్సవం మొత్తం కార్యక్రమం పూర్తిస్థాయిలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం హిందూ సమాజం తమ సనాతన సంప్రదాయాలను భక్తిశ్రద్ధలతో ఆచరించుకునేలా ఏర్పాట్లు చేయడం మనకు గర్వకారణం. ఆయన సమన్వయ కృషి వల్లే ఈ మూడు రోజులపాటు ధర్మవరం పట్టణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సురక్షితంగా, శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

## కార్మిక భవన నిర్మాణానికి విరాళం

**- బీజేపీ 8వ వార్డు ఇంచార్జ్ జూటూరు వెంకటేష్ ఉదారత**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం సంతమార్కెట్ పరిసర ప్రాంతాల్లో శ్రమజీవుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిర్మాణం జరుగుతున్న కార్మిక భవనం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఈ భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం స్థానిక కార్మికుల్లో సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా బీజేపీ 8వ వార్డు ఇంచార్జ్ జూటూరు వెంకటేష్ సమాజ సేవ పట్ల తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేస్తూ, కార్మిక భవన నిర్మాణానికి రూ.10,000 విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని ఆయన కార్మిక సంఘం ధర్మవరం అధ్యక్షులు మేకల బాబు, కార్యదర్శి ముకుందా మరియు కమిటీ సభ్యుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా జూటూరు వెంకటేష్ మాట్లాడుతూ... శ్రమజీవుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యకు నేను ఎప్పుడూ తోడుగా ఉంటాను. సంతమార్కెట్ పరిసరాల్లోని కార్మికుల కష్టాలు తగ్గించడానికి కార్మిక భవనం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు సహకారం ఎప్పుడూ అందిస్తాను అని తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీయర్ భోరోసా పింఛన్లను పట్టణంలోని వడ్డీవారి వీధి, మదీనా మసీద్, సర్కిల్, కొలిమి చింతమాను వీధి, బేతాళ చర్చి వీధి, చౌడేశ్వరి కాలనీ, పూలేరు రోడ్డు కాలనీలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం నాయకులు పించనుదారులకు ప్రభుత్వం అమలు పరుస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగేనాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కన్వీనర్ సోమశేఖర్, టౌన్ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, నెంబర్ నాగరాజు, గిరిధర్ గౌడ్, షేక్ అజంతుల్లా, వేణుగోపాల్ జయరాం, దేవరకొండ ఉమా శంకర్, సోమశేఖర్, బొబ్బిలి రామ్మోహన్, త్యాగ, వాటర్ ప్లాంట్ కరీముల్లా, దాదు, రమేష్ మల్లేష్, శ్రీనివాసులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ



అమరాపురం మేజర్ న్యూస్: మండలంలోని రైతులకు కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో సెట్ ట్రీస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రైతులకు ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ చేయనున్నట్లు సీఈఓ నరసింహమూర్తి తెలిపారు. ఒక రైతుకు ఎకరాకు 72 మామిడి , మహాగని 40, ఎర్రచందనం18, కొబ్బరి 4 వీటితోపాటు నేరేడు 72, నిమ్మ144 మొక్కలను అందించే కార్యక్రమం ఉందని ఆయన తెలిపారు. ఒక ఎకరా నుండి పది ఎకరాల లోపు భూమి కలిగినరైతులకు మాత్రమే ఈ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. మడకశిర నియోజకవర్గమునకు 50 వేలు మొక్కలు పంపిణీకి అవకాశం ఉన్నట్లు,ముఖ్యంగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో సభ్యత్వం కలిగి ఉన్న రైతులకు మాత్రమే ఉచితంగా పండ్ల మొక్క పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగభూషణ్ ,టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ వర్ధంతిని జయప్రదం చేయండి

### - నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి



మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద నేడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ని నియోజకవర్గ సమన్వయకర్త ఈరాల కప్పు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని అన్ని మండలంలోని రాష్ట్రస్థాయి నాయకులు, ఎంపీపీ వైస్ ఎంపీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, నియోజకవర్గ అనుబంధ విభాగం అధ్యక్షులు పంచాయతీ కన్వీనర్లు, పంచాయతీల ఇన్చార్జీలు, మండలంలోని మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ డీలర్లు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు, యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులకు ఆయన సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



మడకశిర రూరల్ న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం రోజు పండగల నిర్వహించారు. ఈ సందర్భంగా.. మడకశిర మండలం ఆమిదా లగొంది గ్రామంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ, గుండుమల తిప్పేస్వామి, ఆదే శాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని ఆన్లైన్ గేమ్ వెబ్సైట్లు

### ప్రారంభంలోనే రద్దు చేసి ఉంటే నష్టపోయే వాళ్ళం కాదు

### - రూ.లక్షలు వెచ్చించి నష్టపోయాం..

### - డబ్బులు చెల్లింపుల్లో న్యాయం చేయండి..

### - ప్రభుత్వాలను సుప్రీంకోర్టును కోరుతున్న యువత

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : యావత్ భారతదేశం మొత్తం ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలకులు ముందే రద్దు చేసి ఉంటే... యువత బెట్టింగ్ గేమ్స్ పై దృష్టిసారించకుండా ఉపాధి ఉద్యోగాలు చేసుకుంటూ మంచి మార్గంలో నడిచేవారు. ఆన్లైన్ అఫీషియల్ యాప్స్ ను ప్రారంభంలోనే రద్దు చేసి ఉంటే బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్లేవారు కాదు. ఎలాంటి అనుమతులు పొందకుండా ఆన్లైన్ ప్లే గేమ్స్ క్రికెట్ రమ్మీ టెన్ పట్టి పలు రకాల బెట్టింగ్ యాప్ ల ను నడుపుతున్న లోటస్ 247, లోటస్ 365, రెడ్డి అన్న సైట్ కేశవ ఆన్లైన్ గేమ్స్, స్మార్ట్ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ను నడిపిస్తున్న యాజమాన్యాల ఖాతాలోకి లక్షలాది రూపాయలు జమ చేసామని సుప్రీంకోర్టు అనఫిషియల్ బెట్టింగ్ యాప్ లను రద్దు చేయటంతో యావత్ భారతదేశ వ్యాప్తంగా 57 కోట్ల 60 లక్షల ఆన్లైన్ ద్వారా ఉన్న డబ్బును ప్రభుత్వం సీజ్ చేసింది. పైన తెలిపిన అనఫీషియల్ ఆన్లైన్ యాప్ యజమానుల ఖాతాల్లోకి లక్షలాది రూపాయలు డబ్బులు జమ చేసి నష్టపోయామని డబ్బును తిరిగి చెల్లింపులు చేసే విధంగా సుప్రీంకోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని.. యువత జీవితాలతో చెలగాటమాడుతున్న ఆన్లైన్ గేమ్స్ వెబ్సైట్లను పూర్తిగా రద్దుచేసి యువత జీవితాలను కాపాడాలని సుప్రీంకోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులను యువత తల్లిదండ్రులు కోరుతున్నారు. అనఫిషియల్ లోటస్ గేమ్స్ ఆన్లైన్ యాప్ యజమానుల ఖాతాల్లోకి ఐదు లక్షలు నగదు జమ చేసి నష్టపోయానని అనంతపురం నగరానికి చెందిన యువకులు ఆవేదన వ్యక్తంచేశారు.

## ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వం

### - పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



కొత్త చెరువు, మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి ఎస్సీ కాలనీలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తుల ఆధ్వర్యం లో డప్పు వాయిద్యాల మధ్య కూటమి పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కు పుష్పగుచ్చాలు అందజేస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొ న్నారు. దేశంలోని అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. పేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉంటారని పేర్కొ న్నారు. వైసీపీ ప్రభు త్వ హయంలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో పోలవరం,అమరావతి రాజధాని నిర్మాణం వంటి అభివృద్ధి పనులు సాగుతు న్నాయని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం కొడవగానిపల్లిలో 10 ఏళ్ల దివ్యాంగుడు మోహన్ కృష్ణ అనే బాలుడికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ట్రై సైకిల్ ను అందజే శారు. తలమర్ల లో నల్లమ్మ అనే దివ్యాంగురాలుకు ,9 సంవత్సరాల దివ్యాంగుడు వెంకటేష్ అనే అబ్బాయికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ట్రై సైకిళ్లను అందించిన సందర్భంగా దివ్యాంగులు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇండ్ల వెంకటం పల్లి తలమర్ల మీర్జాపురం బంగారు చిన్న పల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వెంట కొత్త చెరువు మండల కూటమి పార్టీల నాయకులు టిడిపి కన్వీనర్లు రామకృష్ణ, వలపు శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, మీర్జాపురం గోపాల్ రెడ్డి ,కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో మహిళల అభ్యున్నతి..

### - ఇచ్చిన హామీలన్నీ అమలుచేసి ప్రజల్లోకి ధైర్యంగా వెళుతున్నాం : ఎమ్మెల్యే కందికుంట




కదిరి, మేజర్ న్యూస్ : మహిళా సాధికారికత, స్వాలంబన కై తెలు గుదేశంప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని.. మహిళ లకు అవకాశాలిస్తే అద్భుతాలు చేస్తారని.. అదే నమ్మక ముతో ముఖ్య మంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను సూ పర్ హిట్టుగా అమ లు పరిచినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సోమ వారం పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు 332 సంఘాలలోని 3320 మంది సభ్యు లకు రూ. 28.23 కోట్ల మెగా చెక్కును , శ్రీనిధి పథకం కింద 1127 మంది మహిళలకు రూ. 9.6 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడు తూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసి ప్రజల్లోకి ధైర్యంగా వెళుతున్నట్లు ఎమ్మె ల్యే తెలిపారు. రాష్ట్రంలో ఏ మహిళ ను కదిలించిన సంతోషం కనిపిస్తోం దని, ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నార న్నారు. గత వైసిపి పాలనలో ఏరోజైనా ధైర్యంగా జనంలోకి వచ్చారా అంటూ ప్రశ్నిం చారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన ఏడాది లోని మహిళల అభ్యున్నతి కోసం సంక్షేమ అభివృద్ధి పథకా లను ప్రవేశపెట్టారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించ డంలో ముఖ్యమంత్రి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. మహిళల విద్యాభి వృద్ధికి 2004లోనే బాలికలకు సైకిల్ పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దన్నారు. సూపర్ సిక్స్ అని చెప్పి సూపర్ హిట్ చేసి చూపిం చామని, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకేసారి రూ.1000 రూపాయలు పెంచి 4000 పింఛన్లు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహిళ పారిశ్రామికవేత్తలు కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల కు బ్యాంకులు ఇంకేది ద్వారా 20 లక్షల వరకు రుణాలు అందు లో 10 లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మహిళా సాధికారిక కోసం టిడిపి ప్రభుత్వం కృషి చేస్తోందని మహిళలు ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, మున్సి పల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, మహిళా నాయకు రాలు పర్వీన్ భాను, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు మహిళలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో నష్టం జరిగిందని రైతుల ఫిర్యాదు

### - ఫెర్టిలైజర్ దుకాణంపై వ్యవసాయ అధికారులు విచారణ



తాడిపత్రి, మేజర్ న్యూస్: నకిలీ విత్తనాల పట్ల పంట నష్టం జరిగిందని రైతులు వ్యవసాయ అధికారి ఏ డి ఏ రవికి ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు వివరాల మేరకు పట్టణంలోని మధు సాయి ట్రేడర్స్ దుకాణం నందు కడప జిల్లాకు చెందిన రైతులు మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలను కొనుగోలు చేశారు. అయితే అవి విత్తనాలు రైతులు పొలంలో నాటారు. పొలంలో నాటి 90 రోజులు గడుస్తున్న మొక్కజొన్న మొక్కకి పుల్లలు రాలేదని, అక్కడక్కడ మాత్రమే రావడం జరిగిందని తెలిపారు. ఈ నాసిరకమైన విత్తనాలు కొని రైతుల మోసపోయామని వ్యవసాయ అధికారి ఏడిఏ రవి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన ఏడిఏ రవి పట్టణంలో ఉన్న సాయి ట్రేడర్స్ దుకాణం వద్దకు వెళ్లి తనిఖీ చేసినట్టు తెలిపారు. రైతులు మోసపోయినట్లు తెలిపిన రకం విత్తనాలను పరిశీలించి వాటిని వెంటనే అమ్మకుండా ఆపివేయాలని దుకాణ యజమానికి తెలిపారు. అలాగే రైతులకు జరిగిన మోసానికి పూర్తి విచారణ చేపడతామని, మోసానికి పాల్పడినట్లు జరిగితే ఆ కంపెనీ పై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని ఏడిఏ రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మహిత కిరణ్ పాల్గొన్నారు.

## దంపతులపై మత్తు మందు చల్లి చోరీ

గుమ్మగట్ట,మేజర్ న్యూస్ : మండలం పులకుం టలో గ్రామంలో గంగారెడ్డి వ్యక్తి దంపతుల పై మత్తు మందు చల్లి ఐదు లక్షలు విలువైన బంగారు నగలు రెండు లక్షల నగదు దోచుకుని వెళ్లారు సోమవారం తెల్లవారుజామున 1:30 సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది గంగారెడ్డి భార్య ఉషారాణి తెలిపిన వివరాల మేరకు ఇంట్లో తాను నిద్రిస్తుండగా పక్కింటి తలుపులకు గొళ్లలు పెట్టి ఇంట్లో సొర బడి బీరువా తెలిసి దుస్తులు వస్తువులు చిందర బందరగా పడేసి చీరల మధ్య ఉన్న ప్యాకెట్ లో ఉంచిన మూడు తులాల బంగారు చైను ఒక జత చెవికములు, ఉంగరం రెండు లక్షల నగదు తీసుకొని దానితో పాటు తన మెడలో ఉన్న మూడు తులాలు మాంగల్య సైన్యం లాక్కెళ్లారని తెలిపారు. దొంగలు ద్విచక్ర వాహన పై వచ్చి దొంగలించిన తర్వాత సమీపంలో బైక్ను వదిలేసి వెళ్లారని స్థానికులు తెలిపారు. పోలీసులకు ఈ ఘటనపై సమాచారం అందించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సజావుగా పూర్తి చేయాలి

## - చియ్యేడు గ్రామంలో ఇంటింటికి పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పలు వివరాలను ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతినెలా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను పంపిణీ చేస్తున్నారా, ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ డబ్బు సరిపోతుందా, మీకు ఉపయోగపడుతోందా, ఎందుకు ఉపయోగించుకుంటున్నారు, ఇందులో పొదుపు ఏమైనా చేస్తున్నారా అంటూ పలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వం



నుంచి ఏమైనా సహాయం చేయగలుగుతామా అంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ సుజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,80,471 పెన్షన్లు ఉన్నాయని, పెన్షన్ల కోసం రూ. 123 కోట్ల 86 లక్షల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్లను పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.గంగాధర్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, ఎంపిడిఓ దివాకర్, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఐక్యతే వైసీపీ బలం

## - అందరి సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## - ఐదు స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఏకగ్రీవం ఒక చరిత్ర - నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైసీపీ కార్పొరేటర్ల ఐక్యతే మా బలం అని ఐదు స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఏకగ్రీవమే ఇందుకు నిదర్శనమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా గూడూరు మల్లికార్జున, దేవి, జయలలిత, రామాంజినమ్మ, లావణ్యలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో సోమవారం ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి కొత్త సభ్యులను అభినందించారు. అనంతరం విలేకరులతో మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ తమ పాలక వర్గం హయాంలో ఐదు స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఏకగ్రీవం ఒక చరిత్ర అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే



రాష్ట్రంలో అనేక స్థానిక సంస్థలలో దౌర్జన్యంగా సభ్యులను లాక్కుని చైర్మన్ పదవులతో స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎంపిక చేసుకున్నారని,అదే ప్రయత్నం అనంతపురం నగర పాలక సంస్థ లో చేస్తే అనంత వెంకట రామిరెడ్డి అనుభవంతో వాటిని తిప్పికొట్టారని పేర్కొన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ప్రతిసారి కొత్త వారికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు.
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో తమ పాలక వర్గం సమిష్టిగా పనిచేసి నగర అభిరుద్ధికి కృషి చేశామని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## అనంతను కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

### - అభినందనలు తెలిపిన అనంత, నరేష్‌రెడ్డి, శైలజానాథ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు స్టాండింగ్ కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై గళం విప్పితూనే అనంతపురం నగర అభివృద్ధికి కృషి చేయాలని అనంత వెంకటరామిరెడ్డి వారికి సూచించారు. అనంతను కలిసిన వారిలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బి.లావణ్య, ఎం.దేవి, పి.రామాంజినమ్మ, కె.జయలలిత, జి.మల్లికార్జున ఉన్నారు. కాగా అనంతపురం కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీలోని ఐదు స్థానాలకు గత నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఐదుగురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వారంతా ఏకగ్రీవమయ్యారు. ఇదిలా ఉండగా అనంత వెంకటరామిరెడ్డి సృగృహంలో స్టాండింగ్ కమిటీ సభ్యులను వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ అభినందనలు తెలియజేశారు.



## నూతన 108 వాహనాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్




అనంతపురం, మేజర్ న్యూస్ : ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు నూతన 108 వాహనాన్ని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేజీ భరత్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జిల్లాలో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, సింధూర రెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం, అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో నూతన 108 అంబులెన్స్ ప్రారంభం చేశారు. ఈ అంబులెన్సులు అత్యాధునిక అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ టెక్నాలజీ కలిగిన సామాగ్రితో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కొరకు ఇటువంటి అత్యాధునిక అంబులెన్స్ ఇంకా మన జిల్లాకు కేటాయించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో 108 రీజినల్ మేనేజర్ పవన్ కుమార్, జిల్లా మేనేజర్లు అనిల్ కుమార్, మస్తాన్ వలి, ఫ్లీట్ మేనేజర్ రాజ్ కుమార్, 104 జిల్లా మేనేజర్ కిషోర్ నాయుడు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్స్ సోమశేఖర్ రెడ్డి, తిరుపతి నాయుడు ,108 ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, జనరల్ సెక్రెటరీ జయరాజ్ , సంఘ నాయకులు నాగభూషణం, రాము, శివయ్య, మల్లికార్జున, 108 సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పత్తి చంద్రశేఖర్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా జనసేన పార్టీ అనంతపురం జిల్లా ప్రధా న కార్యదర్శి, పుట్టపర్తి నియోజక వర్గం ఇంచార్జ్ పత్తి చంద్ర శేఖర్ ను నియవి ంస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తన పై ప్రగాఢ విశ్వాసంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్ అప్పగించిన ఈ బాధ్యతల ను సమర్థవంతంగా నిర్వర్తిస్తా నన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీలు నాగబాబు, హరిప్రసాద్, జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

- మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు
- బిజెపి ఆగ్రహం
- ధర్మవరం లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆయన తల్లి హీరాబెన్ మోడీ గురించి కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను నిరసిస్తూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ స్థాయి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి బీజేపీ కార్యకర్తలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.... మోడీ తల్లిపై కాంగ్రెస్ నేతలు ఉపయోగించిన జుగుప్సాకరమైన భాష దేశ ప్రజలను అవమానించే చర్య. ఇది మహిళా సమాజం మొత్తాన్ని కించపరచడమే అని" అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటనపై వెంటనే ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి. లేకపోతే దేశ వ్యాప్తంగా నిరసనల తుఫాన్‌ను ఎదుర్కొక తప్పదని" వారు హెచ్చరించారు. ఓటర్ అధికార్ యాత్ర పేరుతో రాహుల్ గాంధీ చేస్తున్నది అసలు ప్రజా ప్రయోజనాల కోసం కాదని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు కొనసాగించేందుకు చొరబాటుదారుల రక్షణ యాత్ర చేస్తున్నారని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓబులేసు పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర తాడిమర్రి అధ్యక్షులు దేవర రాము, పోతుకుంట రాజు, భారతి, గుండా పుల్లయ్య, మైనార్టీ నాయకులు నబి రసూల్, జూటూరు వెంకటేష్, సాకే మహేష్, పోతులయ్య, మహిళా మోర్చా నాయకురాలు వరలక్ష్మి, శారదమ్మ, రాధమ్మ, నాగరత్నమ్మ మంజుల కుసుమ, నాగభూషణ, జింకా ప్రవీణ్, కొండమీద రాయుడు, గొట్లూరు అనిల్, చెన్నా ఆదినారాయణ, ఓం ప్రకాష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలకు ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి

**వాల్మీకి నాయకులు జాతికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**
**3న ఎంపి అంబికా లక్ష్మీ నారాయణ,**
**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఇళ్ల ముట్టడి**
**ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఎపివిబిఎస్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఎపివిబిఎస్ ఆధ్వర్యంలో వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ కోసం పోరాటంలో భాగంగా ఈ నెల 3వ తేదీన నిర్వహిస్తున్న కాల్వ శ్రీనివాసులు, అంబికా లక్ష్మీనారాయణ ఇళ్ల ముట్టడి కార్యక్రమం గురించి ఈ రోజు ధర్మవరంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులతో పాటు వివిధ సంఘాల నాయకులు హాజరు అవ్వడం జరిగింది. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మోసపోయిన వాల్మీకి జాతికి న్యాయం చేయాలి అని గతంలో అనంతపూర్ వాల్మీకి కళ్యాణ మండపంలో మీటింగ్ నిర్వహించి నేటితో సంవత్సరం అయింది, మాట ఇచ్చిన నాయకులు, ప్రభుత్వం ఎటువంటి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయలేదు. పోయిన అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకి బోయలకు న్యాయం చేయాలి ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలో ప్రతి ఎమ్మెల్యేలకు, ఎంపిలకు ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవు, అందుకే రానున్న అసెంబ్లీ సమావేశాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చి రానున్న అసెంబ్లీ సమావేశాలలో వాల్మీకి బోయల ఎస్టీ సమస్య మీద నిర్ణయం తీసుకోవాలి లేదు అంటే వాల్మీకి నాయకుల ఇళ్ల ముట్టడితో మొదలు అయిన ఈ పోరాటం ముఖ్యమంత్రి, అసెంబ్లీ ముట్టడి వరకు తీసుకు పోతాం అని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ సెక్రటరీ చింతకాయల నరేష్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు రమేష్(వంట) ధర్మవరం టౌన్ అధ్యక్షులు బాచి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ

-ఏ ఒక్క పింఛన్ తొలగించలేదు
- వైసిపి ఫేక్ ప్రచారం చేస్తుంది
- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నెలలోనే వృద్ధులకు, వితంతు వులకు రూ.4 వేలు పింఛన్ అందించా రని, వైసిపి హయాంలో వేయి రూపా యలు పింఛన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిం దని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి పింఛన్లు వేయి రూపాయలు పెంచి ప్రతి నెల ఒకటో తేదీని పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 16 వార్డు బేరిపల్లి కాలనీలో ఎమ్మెల్యే కందికుంట లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లా డుతూ వైసిపి పాలనలో అనర్హులకు వికలాంగ పింఛన్లు మంజూరు చేసిందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తోందని, వైసిపి పాలనలో అర్హత లేకున్నా పింఛన్లు పొందుతున్న వారి వివరాలను రీ వెరిఫికేషన్ చేయడం జరుగుతోందని, ఏ ఒక్కరి పింఛన్లు తొలగించ లేదన్నారు. అయితే వైసిపి సోషల్ మీడియాలో పింఛన్ల తొలగింపు అంటూ ఫేక్ ప్రచారం చేస్తోందని విమర్శిం చారు. అర్హత ఉన్న ఒక్కరి పింఛను తొలగించ లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని చ 1, 2 వ వార్డులో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాను సారం లబ్ధిదారులకు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ దిల్షాద్ ఉన్నిసా బహావుద్దీన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గంగరాజు, మాజీ కౌన్సిలర్లు చంద్రశేఖర్, రామన్న, రెండవ వార్డ్ ఇంచార్జ్ చింతా వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర, చిన్న రామాంజ నేయులు, అక్బర్, నాగభూషణం, నాగయ్య, కృష్ణ, జాఫర్ వలి, రమేష్, నాగరాజు, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు సచివా లయ అడ్మిన్, సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల పింఛన్లపై తప్పుడు ప్రచారం సరికాదు



గోరంట్ల, మేజర్ న్యూస్ : వికలాంగుల పింఛన్లపై ప్రతిపక్షం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని తేదేపా మైనార్టీ నాయకుడు ఉమర్ ఖాన్ తెలిపారు. ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులకు అందజేస్తున్న ఎన్టీఆర్ భోరోసా పింఛన్లు 3వ వార్డులో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ లో ఒక్కొక్కటిగా ప్రభుత్వం ప్రజలకు అందజేస్తూ ఉందని, ప్రజలలో సూపర్ సిక్స్ వల్ల ప్రభుత్వంకు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్షం ఓర్వలేక లేనిపోని నిందలు వేయడం సరికాదన్నారు. గత వైకాపా ప్రభుత్వం అనర్హులు ఐనా వారి పార్టీ కార్యకర్తలకు దొంగ సర్టిఫికెట్ తో వికలాంగుల పింఛన్లు ఇవ్వడం జరిగిందని, వారిని గుర్తించి అవి తొలగించి అర్హులకు అందజేస్తావున్నామని దీనిపై వారు విమర్శలు చేయడం సరికాదన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే వారికీ మంచిదని ఆయన హితవు పలికారు. అయితే 1వ తారీకు సోమవారం వారంతాపూ సంత కావడం వల్ల లబ్ది దారుడు వెంకటరాముడు సంతలో ఉన్నాడని తెలుసుకొని వీఆర్వో అశోక్ తో కలసి అక్కడికే వెళ్లి ఆయనకు పింఛను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా పచ్చ అశోక్ జన్మదిన వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువ నేత పచ్చ అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అయన జన్మదిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పూలమాల వేసి శాలువాతో సన్మానించిన అనంతరం కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చింతామను పల్లి వద్ద వున్న వృద్రాశ్రమంలో వృద్దులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నరేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్ బాషా, నిమ్మల శ్రీధర్, రాజారెడ్డి, హరి, అనుమోలు రూషబా దేవుడు, ప్రకాష్, సురేష్, రవి నాయక్, శ్రీనివాస్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గణేష్ లడ్డూను దక్కించుకున్న లింగ శివానంద...



రామగిరి మేజర్ న్యూస్: గణేష్ ఉత్సవాలలో భాగంగా సోమవారం గణపతి భక్త బృందం నిర్వహించిన యాలం పాటల లో గణేష్ లడ్డు ప్రసాదం ను లిం గా శివానంద దక్కించుకోవడం జరిగింది. గణేష్ సన్నిధానంలో ఉన్నటువంటి వస్తువులను లింగా శ్రీధర్ నాయుడు,పూజారి లింగమయ్య, దిగ వింటి అనిల్, పూజారి ప్రసాద్, బైనేని నరేంద్ర, తగరకుంట సుదర్శన్, కొడిదేల వారాదయ్య, గొల్ల గౌతం, ముకుంద దక్కించుకోవడం జరిగింది.


## నెట్టెం వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన మాజీ ఎంపీపీ పరందామ యాదవ్...**



**రామగిరి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి అనంతపురం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ అయినా వెంకటేష్ కు సోమ వారం రామగిరి మండలం మాజీ ఎంపీపీ పరందా మయాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. మరిన్ని ఉన్నత పదవులను చేరుకోవాలని ఆకాంక్షి స్తున్నట్లు మాజీ ఎంపీపీ పరందామ యాదవ్ తెలిపారు.

## ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సోమశేఖర్ నియామకం



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్ ను రాస్త్రా ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు తెదేపా నాయకులు ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ రంగంలోనైనా రాణించే శక్తి మహిళలకే ఉంది..

– ఎమ్మెల్యే పల్లె సింధూర..

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** ఏ రంగంలోనైనా రాణించే శక్తి మహిళలకు ఉందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం పుట్టపర్తి లోని షాదీ మహల్ నందు మహిళలతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కేక్ కట్ చేశారు. అంతకుముందు పుట్టపర్తి లోని ఆర్డీవో కార్యాలయం నుంచి షాదీ మహల్ వరకు మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం వల్ల లక్షలాది మంది మహిళలు ప్రతిరోజు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారంటూ పేర్కొంటూ మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని మహిళలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నారని, మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఏ రంగంలోనైనా రాణించగలిగే శక్తి మహిళలకు మాత్రమే ఉందని, ఎవరెస్ట్ శిఖరాన్ని తొలి మహిళ బచ్చేంద్ర పాల్ అధిరోహించారని, మన దేశానికి ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ బాధితుల నిర్వహించారని పేర్కొన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలతోనే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు 84.24 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నరసయ్య, ఆర్డీవో సువర్ణ, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇనయతుల్లా, డీపీఎం పద్మావతి, నాయకులు పాల్గొన్నారు.



## అనంతపురము జిల్లా పాస్టర్లు వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం పాపంపేటలోని షారోన్ ఆరాధన మందిరంలో సోమవారం అనంతపురము జిల్లా పాస్టర్లు వెల్ఫేర్ సొసైటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్ రెవ. ఎమ్. తిమోతి రావు, వైస్ చైర్మన్ రెవ. డా.కె.వి. రఘునాథ్ డేనియల్, మెంబెర్స్ రెవ. ఎమ్.నెహెమ్యా నాయక్, రెవ.బి.సచార్, రెవ. బి. ఎమ్. ప్రతాప్ కుమార్ మొదలగు వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు ఎంతో ఘనముగా జరిగినవి.రానున్న 3 సంవత్సరముల కొరకు ప్రెసిడెంట్ గా రెవ. డా .ఎస్.యేసయ్య, వైస్ ప్రెసిడెంట్ గా రెవ.డా.సి.అనిల్ కుమార్, సెక్రెటరీ గా రెవ. ఎమ్.వరప్రసాద్, జాయింట్ సెక్రటరీ గా రెవ.కురియన్ దానియేలు, కోశాధికారిగా రెవ. ఆడమ్, ఈసీ మెంబెర్స్ గా రెవ.వి.డేవిడ్ రాజ్, రెవ . వి.రాజశేఖర్ , రెవ. ఎస్.జీవరత్నం, రెవ . పి.డేనియల్ కొండయ్యను ఎన్నుకోవడం జరిగినది ...ఈ కార్యక్రమమునకు జిల్లా వ్యాప్తంగా 125 మంది దేవుని సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు ఐజయ్య మాట్లాడుతూ.. పాస్టర్లకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పాస్టర్ల సంక్షేమానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం షారోన్ ఆరాధన మందిరము వారు అందరికి ప్రేమవిందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాస్టర్లందరూ పాల్గొన్నారు.

## మీ అంతు చూస్తాం..



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా.. హిరేహాల్ (మండల) నాగలాపురం సర్వే నెంబర్ 102 లో (లాలప్ప, వన్నూర్ స్వామి) మా పూర్వీకుల నుంచి మేము వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్నాము.. ఈ వ్యవసాయ భూమిలో బ్యాంకు నుంచి 5 లక్షల లోను కూడా తీసుకున్నాము.. వీఆర్వో, కొంతమంది గ్రామంలో ఉండేవారు మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ మీ పాస్ బుక్కులను క్యాన్సిల్ చేసి ఆ భూమిపై మేము సర్వహక్కులను తెచ్చుకోగలము.. అంటూ మాపై దాడి చేసే ప్రయత్నం చేశారు.. మా భూమి మాకు చెందే విధంగా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాము.. మా భూమిని మాకు లేకుండా ప్రయత్నం చేసిన వారిలో తిమ్మయ్య. నారాయణ. రామాంజి. వన్నూర్ స్వామి. భూడిలాల్ స్వామి..వీరు మమ్మలని బెదిరిస్తున్నారు...

## పిటిఐలకు ఒక్కపూట మాత్రమే పనివేళలు

### హెచ్ఎంలు రోజంతా పని చేయించుకుంటున్నారు

### – ఏపీసీకు విన్నవించాం పట్టించుకోలేదు...



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలకు వెళ్లి పిటిఐలు గా పని చేస్తున్నామని ఆర్ సి నెంబర్ 26 ఆర్పీ ఎం ఎస్ (ఎస్ ఎస్ ఏ)/బి/10 /సి 3/2011-2014 లో అమలు చేసిన జీవో ప్రకారం పి ఐ టి ల పని వేళలు మధ్యాహ్నం ఒక్క పూట మాత్రమేనని. ఇందులో ఏ విధమైన సవరణలు జరగలేదని మెమోలో కూడా రద్దు చేయలేదని. మధ్యాహ్నం ఒక పూట మాత్రమే చేయాల్సిన పనులను హెచ్ఎంలు రోజంతా పాఠశాలల్లో పనులు చేయించుకుంటున్నారని.. పాఠశాల హెచ్ఎం లకు ఎంఈఓ లకు తెలియపరచాలని అనంతపురం సమగ్ర శిక్ష ఏపీసి కు అనేకమార్లు విన్నవించామని సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు పిటిఐ లు వినతిపత్రం ద్వారా మొర పెట్టుకున్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం జరిగేలా హామీ ఇచ్చినట్లు పి టి ఐ లు తెలిపారు.

## ఆసుపత్రి వద్ద పేదలకు, ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. చింతపంటి ఆదినారాయణ రెడ్డి 5వ వర్ధంతి సందర్భం గా వారి సతీమణి లక్ష్మీనారాయణమ్మ వారి కుమారులు జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వారి కుమార్తె, ప్రభావతి అల్లుడు శ్రీనివాస రెడ్డి, మనవడు తేజస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భవాని, సుబ్రహ్మణ్యం, సదాశివ, జగన్నాథ్, లక్ష్మీనారాయణ, మణిదీప్, పాల్గొన్నారు.

## వీఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన మలకవేముల వీఆర్ఏ నరసింహులు కుటుం బాన్ని సోమవారం తహసిల్దార్ నారాయణస్వామి తన సిబ్బందితో కలిసి పరామర్శించి, వారి తాత్కాలిక అవసరాల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ. 25వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.

## ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ లక్ష్యంగా పోరాటం

### – 15న అనంతలో పదివేల మందితో భారీ ర్యాలీ

### – జిల్లా వ్యాప్తంగా ఆర్డీటి అభిమానులు తరలి రావాలని ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష నాయకుల పిలుపు



– అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ ను వెంటనే పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం ఈనెల 15న జిల్లా కేంద్రంలో పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న ఆర్డీటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద 15 భారీ ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంత పేద ప్రజల జీవనాడి అయిన ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసేంతవరకు . పోరాడతామని నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు బిసిఆర్ దాస్, ఆక్కులప్ప, నారాయణస్వామి, ఎల్లన్న, హరి, కుల్లాయప్ప, ఉమామహేశ్వరి, రమణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

## సీతా ఫలాలు లీజు యూనిట్ల అమ్మకానికి వేలంపాట

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అడవీ డివిజన్ లోని రాయదుర్గం, కళ్యాణదుర్గం రేంజ్ లోని సీతా ఫలాలు లీజు యూనిట్ల అమ్మకానికి లీజు వ్యావధి 2025,2026 నుండి 30-06-2026 వరకు జిల్లా అటవీ అధికారి ప్లాట్ నెంబర్ 23,గల్లాస్ టౌన్ షిప్, శ్రీనగర్ కాలనీ అనంతపురం జిల్లా అడవీ శాఖ కార్యాలయంలో 30 -09-2025, 11:30 గంటలకు నిర్వహిస్తారు. పైన పేర్కొన్న రోజున యూనిట్ అమ్ముడు పోకపోతే 04-09- 2025 మరియు 06-09-2025 న జరిగే తదుపరి వేలం తేదీలలో అదే అమ్మడం జరుగుతుంది. సీతఫలాల ,లీజు యూనిట్ వేలం గురించి ఏమైనా కావాలంటే దయ చేసి ఏ పని దినాలలోనైనా అనంతపురం జిల్లా అటవీ అధికారిలోని సంబంధిత అసిస్టెంట్లు సంప్రదించండి అధికారులు తెలిపారు.

## గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును కలిసిన అనంతపురం న్యాయవాదులు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును, న్యాయవాదులు, అనంతరం బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు బడా నారాయణ రెడ్డి, కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపురకు చెందిన ప్రముఖులు శనివారం గోవా రాజభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణ రెడ్డి గవర్నర్ తో మాట్లాడుతూ ఆయన భారత పౌర విమాన శాఖా మాత్యులు గా, ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక, రెవెన్యూ, వ్యాపార వాణిజ్య శాఖ మాత్యులు గా, దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు కొనియాడారు. అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ అనంతపురం అభివృద్ధి, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. అశోక్ గజపతి రాజును కలిసిన వారిలో న్యాయవాదులు రవికిరణ్, నాగేంద్ర రెడ్డి , రామలింగ రెడ్డి చిక్కబల్లాపుర కు చెందిన రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా బి.వి. కృష్ణప్ప, ప్రొఫెసర్ అజిత్ ప్రసాద్, రిటైర్డ్ టీచర్లు నారాయణప్ప, రామచంద్ర, రాజేష్, సహదేవ్ రెడ్డి, మాధవ రెడ్డి ఉన్నారు.

## మా భూమి కబ్జా చేశారు... న్యాయం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కోట్ల రూపాయల విలువ చేసే మాభూమిని ... రిటైర్డ్ సబ్ రిజిస్టర్ చంద్రప్ప కబ్జా చేశాడని .. అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామానికి చెందిన మహిళలు రామకృష్ణమ్మ, ఆదినారాయణమ్మ లు సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. బాధిత మహిళలు రామకృష్ణమ్మ, ఆదినారాయణ అమ్మ మాట్లాడుతూ కురుగుంట గ్రామంలోని సర్వే: 136 లో 3.22 ఎకరాల భూమి ఉందని, మాకు బతుకుదెరువు ఆధారమని,... ఈ భూమిని రిటైర్డ్ సబ్ రిజిస్టర్ చంద్రప్ప కబ్జా చేశారని.... దయచేసి జిల్లా కలెక్టర్ స్పందించి మాభూమి మాకు దక్కేలా న్యాయం చేయాలని కోరారు.




## నోటీసులు అందుకున్న వారికి పింఛన్లు పంపిణీ

### - ఈవో ఆడి దివాకర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన రీ వెరిఫికేషన్ లో నోటీసులు అందు కున్న అందరికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల పింఛన్లను అందించడం జరిగిందని ఈవో ఆడి దివాకర్ తెలిపారు. దివ్యాంగులు మంచానికే పరిమితమైన వారి కోటాలో అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టిందని మండల వ్యాప్తంగా 535 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, అటువంటి వారికి సైతం ఈనెల పింఛన్లు అందివ్వడం జరిగిందన్నారు. నోటీసులు అందుకున్న వారు ఈ నెలలోపు తగు ఆధారాలు వైకల్య శాతం గుర్తించడానికి ప్రభుత్వం సమయం కేటాయించడం జరిగిందన్నారు. అర్హత ఉన్నవారు తగు ఆధారాలతో నిరూపించుకున్న వారి పింఛన్లు కొనసా గించడం జరుగు తుందన్నారు.

## ఉచిత బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు న్యాయం చేయాలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన స్త్రీ శక్తి, మహిళా ఉచిత బస్సు పథకం ద్వారా జీవనోపాధి కోల్పోతున్న ఆటో కార్మికులకు, వాటి యజమానులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సిపిఎం నాయకులు సోమ వారం స్థానిక తహసిల్దార్ నారా యణ స్వామికి వినతిపత్రం అంద జేశారు. ఉన్నత చదువులు చదివిన సరియైన ఉపాధి. ఉద్యోగాలు లభించక నిరుద్యోగులు, స్థానికంగా పనులు లభించక మధ్యత రగతి వారు తమ జీవనోపాధి కోసం వందలాదిమంది అప్పులు చేసి ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నా రని, ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు పథకం ద్వారా వారు ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని తద్వారా వారు జీవనోపాధి కోల్పోయి. ఆటో రుణాలు చెల్లించలేక వారు వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు, ఆటో కార్మికులను ఆదు కొనడానికి ప్రభుత్వం వాహన మిత్ర ద్వారా 25 వేల రూపాయల ఆర్థిక సాయం, జీవో 21ని రద్దు చేయడం, ఆటోల కొనుగోలు కోసం బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేయడం, ఆటో కార్మికులకు సామాజిక పింఛన్లు అందివ్వడం ప్రభుత్వం చేపట్టాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ్జాన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో నగదు అవార్డులు పొందిన కదిరి డిపో ఉద్యోగుల పిల్లలు





కదిరి, మేజర్ న్యూస్ : 2024-25 సంవత్సరంలో 10వ తగరతి లో అత్యు త్తమ మార్కులు సాధించిన కదిరి డిపో ఉద్యోగుల పిల్లలకు రాష్ట్ర స్థాయిలో రెండు నగదు అవార్డులు, మేనేజింగ్ డైరెక్టు చే ప్రశంస పత్రములకు ఎంపికయ్యా రు. ఈ మేరకు సోమవారం అవార్డులు జాబితాను క్రెడిట్ కోపరేటివ్ సోసైటి కార్యదర్శి తలాటం త్రాసు విజయవాడ నందు విడుదల చేశారు. కదిరి డిపో డ్రైవరు సి.రహంతుల్లా కుమార్తె అఫ్రీన్ 10 వ తరగతిలో 600 కు 594 మార్కులు, కండక్టరు ఆర్. రాజశేఖర్ రెడ్డి కుమార్తె ధనుశ్రీ కి 600 కి 591 మార్కులు సాధించారు. వీరికి ఒక్కొక్కరికి రూ.1500 నగదు అవార్డు లు ఎంపికయ్యారు. అక్టోబర్ 2025 మాసంలో విజయ వాడలో జరిగే మహాసభలో ఈ నగదు బహుమ తులను ఆర్టీసీ ఎండి చే తీసుకోనున్నారు. కదిరి డిపో కు ఉద్యోగుల పిల్లలు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడంతో ఉద్యో గులను, వారి పిల్లలను కదిరి డిపో మేనేజరు బి.మై నోద్దీన్, సిసిఎస్ డేలిగేట్లు ఎన్.వి.రమణ, సుబ్బారెడ్డి, మాజీ డెలిగేట్ హరిమోహన్, ఎన్.ఎం.యు.ఎ నాయకులు రామ కృష్ట, బైరిశెట్టి, అశ్వర్థమయ్య తదిత రులు అభినందనలు తెలిపారు.

## నేడు వైయస్సార్ వర్ధంతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంవద్ద కదిరి వైస్సార్సీపీ ఇంచార్జ్ మగ్బుల్ అహమ్మద్ ఆదేశాలు మేరకు మంగళవారం ఉద యం 10 గంటలకు వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వ హించబడునని. ప్రజా ప్రతినిధులు, నా యకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# వైకాపా విష ప్రచారాన్ని తిప్పికొట్టండి

### - పింఛన్ పంపిణీలో క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో సోమవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి కాలవ సొనన్న మాట్లాడుతూ.పింఛన్ల విషయంలో అనేక ఫిర్యాదు అందడంతో వాటిని పరిశీలించేందుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత అర్హులందరి పెన్షన్లను కొనసాగించడం జరుగుతోందన్నారు. అయితే ఈ విషయాన్ని వైకాపా కప్పిపెట్టి అర్హుల పెన్షన్లను కూటమి ప్రభుత్వం తొలగిస్తోందన్న దుష్ప్రచారానికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఇలాంటి ప్రచారాన్ని అందరూ తిప్పి కొట్టాలని సూచించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వీలైన ఎక్కువ మందికి పెన్షన్లు అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కొత్తగా మరింత మంది అర్హులకు ఇవ్వాలన్నదే చంద్రబాబు లక్ష్యమని వెల్లడించారు. దేశంలో సామాజిక పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావేనని వెల్లడించారు. పేదలకు మరింత సాయం అందించాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు ఊహించని విధంగా పెన్షన్ మొత్తాన్ని పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.3వేలను రూ.4వేలకు పెంచడంతో పాటు మూడు నెలలు పెంచిన నగదును ఏకమొత్తంలో ఒకేసారి పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదల పొట్ట కొట్టి ప్రభుత్వ సొమ్మును దోచేసిన వైకాపా అధినేత జగన్ కు, ఆపార్టీ నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. ఐదేళ్ల పాలనలో పది లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించిన చరిత్ర ఆ పార్టీదని మండిపడ్డారు. అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు గట్టు ఎక్కిస్తూ... అభివృద్ధి దిశగా పయనింప చేస్తున్నారన్నారు. అద్భుతమైన అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనిస్తోందని పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ప్రగతి కోరుకునే ప్రతి ఒక్కరు చంద్రబాబు పాలన కోరుకుంటూ, ఆశీర్వదిస్తున్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 వసంతాలు పూర్తి చేసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు న్నారని కొనియాడారు. చంద్రబాబు మా నాయకుడిని చెప్పుకోవడానికి తామెంతో గర్విస్తున్నామని తెలియజేశారు. ఆయన మరో 30 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలు అందించాలని క్లస్టర్ ఇంచార్జి అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , బీటీపీ ప్రాజెక్ట్ చైర్మన్ నాగరాజు, రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపుతున్నారా?




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలపై అనంతపురం రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు సకాలంలో పరిష్కరించడం లేదని బాధితుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను తప్పనిసరిగా రికార్డులలో నమోదు చేసి... బాధితులకు తగిన రసీదు అందజేసి నిర్ణత గడువులోపు సమస్యను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులు పదేపదే ఆదేశాలు ఇస్తున్నారు. అయితే అనంతపురం రూరల్ మండలంలో వివిధ గ్రామపంచాయతీలో ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలు భూమి ఆన్లైన్ సమస్యలు, పొలం సర్వే, హద్దుల ఏర్పాటు, మ్యూటేషన్, ప్రభుత్వ పథకాలు అందకపోవడం ప్రజల నుంచి అర్జీలు వస్తున్నాయి. అధికారులు అర్జీలు అయితే తీసుకుంటున్నారు... గడువులోగా పరిష్కరించలేక పోతున్నారని... కార్యాలయం చుట్టూ అనేకమార్లు తిరిగిన మా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు రాచానుపల్లి గ్రామ పొలం కు సంబంధించి ఇద్దరు ఎస్సీ రైతులు తమ భూమి .. పక్క రైతు భూమిలో ఉందని.. సర్వే చేసి .... రికార్డులు ప్రకారం మా భూమి... మాకు నమోదు చేయాలని... రెండు వారాల క్రితం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందజేశారు. ఇంతవరకు ఏ రైతులకు ఎలాంటి పరిష్కారం చూపలేదు. అదేవిధంగా నరసనాయినికుంట గ్రామానికి చెందిన ఒక రైతు... వారసత్వంగా వస్తున్న భూమి.. అన్నదమ్ముల అందరికీ కలిసి ఉందని.... నా భాగం కు వచ్చే భూమిని... నా పేరు మీద పాస్ పుస్తకం మంజూరు చేసి... ఆన్లైన్లో ఎక్కించాలని.... అనేకమార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ , సంబంధిత విఆర్ఓ కు అనేక మార్లు కోరిన .... ఇంతవరకు పని జరగలేదు. ఇలా ఇంకా అనేకం గా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న సామాన్య రైతులు, ప్రజలకు సంబంధించి ఎన్ని అర్జీలు వస్తున్నాయి.. ఎన్ని అర్జీలను అధికారులు పరిష్కరిస్తున్నారు... రసీదులో అర్జిదాలకు ఇస్తున్నారా... ఎన్ని పరిష్కారం చూపలేదు వివరాలను... రికార్డులు పరిశీలిస్తే వెలుగులోకి వస్తాయి. ముఖ్యంగా మండలంలో కొందరు రెవెన్యూ అధికారులు.... ఆదాయం వచ్చే అర్జీలకు.. పెండింగ్ భూముల పై దృష్టి పెడుతూ... సంపాదనే ద్యేయంగా ... విధులు నిర్వహిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పనులు కూడా రాజకీయ నాయకులు, పలుకుబడి ఉన్న వ్యక్తులకే రెవెన్యూ అధికారులు త్వరితగతిన పనులు చేస్తే..... మాలాంటి పేద ప్రజల అర్జీల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చెరువులకు కృష్ణా జలాలు ఇవ్వాలి

తనకల్లు, మేజర్ న్యూస్ : హంద్రీనీవా కాల్వ ద్వారా ప్రవహిస్తున్న కృష్ణా జలాలను మండలంలోని అన్ని చెరువులతోపాటు సిజి ప్రాజెక్టు కూడా నింపాలని వైయ స్సార్సీపి నాయకుల తో కలిసి మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహ సీల్దార్ షాబుద్దీన్ కు వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని ప్రతి చెరువుకు నీరు అందేలా, ప్రతి చెరువును నింపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తాగునీరు, సాగునీరు ప్రతి గ్రామంలోనూ అందుబాటులో ఉండా లని, రైతాంగం సాగు భూములను వాడు కలోకి తెచ్చి పంటలు సాగు చేసుకునేలా కృషి చేయాలన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వములో అన్ని చెరువులకు నీరు నింపి రైతాంగాని అభివృద్ధి పథకములు సాగిందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డితో పాటు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, బి.ఎస్. నిజాం, హరి నాథ్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరేంద్ర,సూర్యనారాయణ, నరసింహులు, అమీర్ భాష, రమణ, ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, కొండకమర్ల తాహీర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వ ర్యంలో సోమవారం తహసిల్దార్ కు వింత పత్రం అందజేశారు. మండలంలోని సర్వీస్ రోడ్ నుండి హైవే ఎక్కుతున్నటువంటి సమయంలో రోడ్డు ప్రమాదాలు చాలా ఎక్కువగా జరుగు తున్నాయి. ఈ ప్రమా దాలను అరికట్టాలని చెప్పి ఆర్ అండ్ బి వారు సూచిక బోర్డులు ఏర్పాటు చేసి సర్వీస్ రోడ్లో నుంచి హైవే రోడ్డుకి ఎక్కేటప్పుడు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. గత నెల రోజుల నుం చి అత్యధిక రోడ్డు ప్రమాదాలు మండ లంలో చోటు చేసుకో వడం జరుగుతోం దన్నారు. ఆర్ అండ్ బి వార్ స్పందించి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఇ డగొట్టు వీరాంజనేయులు, జిల్లా నాయకులు అశ్వర్థ, అంజనప్ప, సురేష్, చలపతి, మేకల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్‌టీ, సరోగసీ సెంటర్స్ నిబంధనలు పాటించాలి

## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా .ఈ బి దేవి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని ఏఆర్‌టీ సరోగసీ క్లినిక్స్/సెంటర్లు కచ్చితంగా ఏ ఆర్ టీ యాక్ట్ 2021 సరోగసీ యాక్ట్, 2021 ప్రకారం నిబంధనలు పాటించాలని అలాగే ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం క్రింది మార్గదర్శకాలు తప్పనిసరి పాటించాలన్నారు. అన్ని ఏ ఆర్ టి క్లినిక్ లు, ఏ ఆర్ టీ బ్యాంకులు సంబంధిత అప్రాప్రియేట్ అథారిటీ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాల న్నారు. ఐవియఫ్ , ఐసిఐయస్ వంటి చికిత్సలు కేవలం అర్హులైన నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే జరగాలి అన్నారు. రోగుల నుండి అవగాహనతో కూడిన సమ్మతి తప్పనిసరిగా పొందాలి అన్నారు. ప్రజలు వంధ్యత్వ చికిత్స కోసం తప్పనిసరిగా నమోదైన క్లినిక్‌లను మాత్రమే సంప్రదించాలి. వాణిజ్య సరోగసీ ప్రకటనలు లేదా బ్రోకర్ల ప్రలోభాలకు లోనుకావద్దు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తెలియపరిచారు .

# వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో పీస్ కమిటీ సమావేశం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు హిందూపురం తహశీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులందరితో, వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులందరితో మరియు హిందూపురం పట్టణంలోని శాంతి కమిటీ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఈ నెల 4న జరగనున్న వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించబడుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులందరూ సంబంధిత నివేదికలు మరియు వారు తయారు చేసిన కార్యాచరణ ప్రణాళికలతో సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, తహసిల్దార్ వెంకటేష్, డి.ఎస్.పి మహేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంపీడీవో సరస్వతి, సూపరండెంట్ మైనుద్దీన్, సిఐలు రాజగోపాల్ నాయుడు, కె.జనార్ధన్, అబ్దుల్ కరీం భాష వివిధ రాజకీయ పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు మరియు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ హుండీ చోరీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కమ్మవారిపల్లి లో అమ్మవారి ఆలయం లో యందు కానుకలు హుండీ ని గుర్తు తెలి యని వ్యక్తులు పగలు కొట్టి రూ. 60 వేలు నగదు దోచుకెళ్లారని గ్రామస్తులు తెలిపారు. పోలీసుల కు సమా చారం తెలియజేసా మన్నారు. మండలం లో వరుసగా ఆల యాల్లోని హుండీల చోరీలు జరుగు తున్నడం తో మండల ప్రజలు భయభ్రాం తులకు గురవుతు న్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్య రక్షణ

తనకల్లు, మేజర్ న్యూస్ :గర్భిణీలు, బాలిం తలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని వీటితోనే ఆరోగ్యానికి రక్షణగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. పౌష్టిక ఆహార వారోత్సవాల సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రం -5లో నిర్వ హించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు.గర్భిణీ స్త్రీలు క్రమం తప్ప కుండా పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూ రలు, పండ్లు, చిరు ధాన్యాలు తీసుకో వాలని సూచించారు. బాలింతలు శిశువుకు ఆరోగ్యకరమైన పాలిచ్చే తల్లులుగా ఉండేందుకు తగినంత పౌష్టికాహారం తీసు కోవాలన్నారు. చిన్నపిల్లలకు ప్రోటీన్, విటమిన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం అందించాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ పౌష్టికా హారాన్ని ఎవరూ వదలకూడదని, క్రమం తప్పకుండా పొందా లని కోరారు. పౌష్టి కాహారం సరైన మోతాదులో తీసు కుంటే తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటా రన్నారు. అనంతరం పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించి వాటి యొక్క ఉపయో గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు కేవీ రమా, మాధవి, వెంకటమ్మ నాగరత్న రమాదేవి మంజుల రాజేశ్వరి, సరస్వతి,గర్భవతులు, బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయం చేసి అభా గ్యులు, అనాథలు, దివ్యాంగులు, మంచానికి పరిమిత మైన దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా అందిస్తున్న సామాజిక పింఛన్లు అర్హులందరికీ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అర్హులైన వారు భయపడాల్సిన పరిస్థితి లేదని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. గత ప్రభుత్వ పాలన లో అర్హులకం దాల్చిన సామాజిక పింఛన్లు పాలు అయ్యాయని పెద్ద ఎత్తున ఫిర్యా దులు రావడంతో, ప్రభుత్వం రీ వెరిఫి కేషన్ కార్యక్రమం చేపట్టిందని సాంకేతిక కారణాలు, సరైన పత్రాలు చూపని వారి జాబితాను హోల్డ్ లో ఉంచడం జరిగిందని, వీరిలో అర్హులైన వారికి అవకాశం కల్పిస్తూ నోటీసులు జారీ చేయడం జరిగింద న్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారులు తమ అర్హతను నిరూపించు కోవడానికి మరో నెల అవకాశాన్ని పొడి గించడం జరిగిం దన్నారు. లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడం, నోటీసు లకు స్పందించక పోవడం, సమయం తక్కువ ఉన్నందున గత నెలలో హోల్డ్ లో ఉంచిన వారికి ఈనెల యధాతథంగా పింఛన్లు అందించడం జరిగిందని అన్నారు. వి వెరిఫికేషన్ కొరకు నెల సమయం ఇవ్వ డం జరిగిందని ఈ సమయంలోగా వారి అర్హతలను, సర్టిఫి కెట్లను ప్రభుత్వ అధికారులకు అందించాల్సిన అవసరం ఉంది అన్నారు. ప్రజాధనం దుర్వోగం కాకూడదని, అనర్హులను తొల గించాలని ఆలోచనతో రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పింఛను అందివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 1365 మంది దివ్యాంగులు, మంచానికే పరిమి తమైన వారి కోటాలో పింఛన్లు పొందుతు న్నారని వారిలో కేవలం 535 మందికి మాత్రమే నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అర్హత ఉన్నవారు తమ వివరాలను ప్రభు త్వానికి అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, సామాజిక పింఛన్లకు అర్హత ఉన్న వారు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# పార్టీ బలోపేతానికి అనుబంధ కమిటీల ఎంపిక



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పార్టీ బలోపేతానికి అనుబంధం కమిటీల ఏర్పాటు కార్యకర్తల, నాయకుల సూచనలు, సలహాలు మేరకే కమిటీల ఎన్నిక కష్టపడిన వారికే గుర్తింపు శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఎ.ఎం.ఎస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సత్య సాయి జిల్లా పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు జిల్లా పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతా నికి అనుబంధ కమిటీల ఎంతగానో తోడ్పడుతాయని పార్టీ సిద్ధాం తాల ప్రకారం పట్టణ ముఖ్యమైన కమిటీతో పాటు తెలుగు యువత తెలుగు మహిళ టిఎన్టియుసి మైనార్టీ సెల్ బిసి ఎస్సీ ఎస్టీ సెల్ వంటి అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ప్రజాస్వామ్యబద్ధంగా అందరి సమక్షంలో పేర్లు తీసుకొని అందులో సరైన వ్యక్తులను అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా వివిధ హోదాలతో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయా కమిటీలు అన్ని వార్డులో క్షేత్రస్థాయిలో పార్టీని అభివృద్ధి పరచాలన్నారు కొత్తవారిని పార్టీలకు తీసుకొని వారందరూ పార్టీలో ఆకర్షితులయ్యే విధంగా పార్టీపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తీసుకెళ్లాలి అన్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ వైపు అందరూ ఆకర్షించే విధంగా మంచి వ్యక్తులకు పార్టీలో పదవులు కేటాయించడం జరుగుతుందని కష్టకాలం లో పార్టీ కోసం కష్టపడిన వారిని కచ్చితంగా ఎమ్మెల్యే బాలకృష్ణ గుర్తించి వారికి అన్ని అనుబంధ కమిటీల్లో సామాజిక సమీకరణతో సముచితమైన స్థానాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలి పారు. అనంతరం వివిధ అనుబంధ విభాగాల్లో పనిచేయడానికి నాయకత్వం వహించడానికి ఆసక్తి కలిగిన వారు పేర్లు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు నాగరాజు, జేబీకే రాము, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరె క్టర్ పరిమళ, మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఇర్షాద్ అహ్మద్, సునీతమ్మ, నాగమణి, రహమత్, బి ఆయుబ్, నెట ప్ప, భాస్కర్, అమర్నాథ్, డైమండ్ బాబా ప్రియా గంగాధర్, మంగేష్, హరీష్ కుమార్, నాగేంద్ర, అజ్మతుల్లా, ఇందాద్, వెంకటలక్ష్మి, చెన్న మ్మ, విజయలక్ష్మి, అమీన్, యుగంధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఆవిష్కాంధ్ర-2025" కార్యక్రమం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన "ఆవిష్కాంధ్ర - ఒక కుటుంబం - ఒక ఎంట్రపిన్యూర్" కార్యక్రమం సోమవారం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ జయలక్ష్మి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ యువతకు కొత్త అవకాశాలను అందిస్తున్నది. ఇప్పుడు కొత్త విప్లవానికి నాంది పలుకుతున్నది. ఒక కుటుంబం ఒక ఎంట్ర పెన్యూర్ కార్యక్రమము ప్రతి కుటుంబాన్ని, ముఖ్యంగా యువతను ఆలోచించడానికి సృష్టించడానికి మరియు విజయవంతం మైన వ్యాపారాలు స్థాపించడానికి ప్రేరేపిస్తుంది అని తెలియజేశారు. అలాగే వైస్ ప్రిన్సిపల్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. ఆవిష్కాంధ్ర నవ కల్పనల ద్వారా ప్రపంచ స్థాయిలో నిలిచే ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పడమే లక్ష్యం. కనుక ప్రతి విద్యార్థి, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి కుటుంబము ఇలా మనమందరము కలిసి ఆవిష్కరిద్దాం, నిర్మిద్దాం, నాయకత్వం వహిద్దాం అంటూ తమ సందేశాన్ని ఇచ్చారు. వాణిజ్య విభాగ అధిపతి గురు మోహన్ ఆంధ్ర ప్రదేశ్ ను భారత దేశంలో మాత్రమే కాకుండా, ప్రపంచానికి కూడా ఒక ఉద్యమ కేంద్రముగా తీర్చిదిద్దుదాం. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, ఇది ఒక ఉద్యమం. ప్రతి పౌరుడికి ఆవిష్కరణల హక్కు ఉండాలి. అది కొంతమందికి మాత్రమే పరిమితం కారాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో ఈ కార్యక్రమ ప్రతి పాఠశాల, ప్రతి కళాశాల, ప్రతి ఇంటికి చేరుతుంది. ఒక స్పష్టమైన సందేశం అందిస్తుంది. ఒక ఆలోచనను స్టార్టప్ గా ఎలా మార్చాలి అన్న అంశాన్ని ఎక్కువగా ఆశాజనకమైన ఆలోచనలను "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్" లో ప్రపంచస్థాయి మార్గదర్శకులు, నిపుణులు మరియు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుంది. కనుక విజయవంతమైన వ్యాపారాలను, అభివృద్ధి చేయాలని కళాశాల విద్యార్థులు అందరూ, అందులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు జక్కా సత్యనారాయణ, విశ్వాస రావు, ఫిజికల్ డైరెక్టర్ జయలక్ష్మి, డాక్టర్ విజయభాస్కర్, పద్మనాభం, ఖాసిం వలి, ఓబుళపతి విద్యార్థులు పాల్గొని దిగ్విజయం చేశారు.

## పౌష్టికాహార మహోత్సవం

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రం నందు సోమవారం ఆహార మహోత్సవ కార్య క్రమంలో సంపూర్ణ పోషక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యా ధికారి అపర్ణ, అధి కారులు మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యం బాగుం డాలని, గర్భవతి ఆయన 3 నెలలో నుండి మంచి పోషక ఆహార పదార్థాలు తీసుకుంటూ తమ బిడ్డ శ్రేయస్సును కోరాలని ముఖ్యంగా పాత కాలపు పద్ధతు లను పాటించి తీసు కోవాలని, ఆకు కూరలు, విటమిన్స్, పదార్థాలు కల్తీ లేని ఆహారాలు తీసు కోవాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించు కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్నాథ్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, అంగన్వాడి కార్య కర్తలు, ఆయాలు, గర్భవతులు బాలింతలు, పాల్గొన్నారు.

## భూ పరిహారం పెంపు కోసం వినతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన నాలుగు వర సల రహదారి నిర్మాణంతో తమ భూమి కోల్పో యామని, తమకు ఎస్సార్ వాల్యూషన్ ప్రకారం మా భూమి ధర చెల్లించాలని స్థానిక బీసీ కాలనీకి చెందిన ఆకుతోట రామచంద్ర సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఇన్చార్జి తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఒడిసి రెవెన్యూ పొ లం సర్వే నెంబర్ 326,320 ఈ నెంబర్లకు సంబంధించి మా భూమిలో హైవే రోడ్డు నిర్మాణం చేస్తు న్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఒక సెంటు కు రూ. 9,500, డబ్బులు చెల్లిస్తు న్నారు. కానీ మా భూమి రిజిస్టర్ ఉందని, అందువల్ల ఎస్సార్ వ్యాల్యూ ప్రకారం ప్రభుత్వం మేము కోల్పోతున్న 82 సెంట్లు గాను భూ పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## డీఎస్సీ పరీక్షల్లో ఉద్యోగం పొందిన రామాంజికి ఘనసన్మానం

అమడగూరు, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ చౌడేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది సోమవారం తమ తోటి ఉపాధ్యా యులుగా పని చేస్తూ డీఎస్సీ పరీక్షలో ఉద్యోగం పొందిన జరిపిటి రామాంజులు ను ఘనంగా సన్మా నించారు. ఉపాధ్యా యులు మాట్లాడుతూ పాఠశాలకు ఆదర్శంగా పనిచేస్తూ అన్ని బరువు బాధ్యతలో తానే చూసుకుంటూ పనిచేసిన రామాం జులకు ప్రభుత్వ ఉద్యోగు రావడం చాలా సంతోషక రమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని పాఠి శాల సిబ్బంది నడుచుకుం టామని, మాలాంటి విద్యార్థిని విద్యార్థు లకు ఆయన స్ఫూర్తి కావాలని, విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్ క్రమంలో పాఠశాల కరస్పాండెం ట్ జంగం శ్రీని వాసులు, మంజుల వాణి, శిరీష ,చంద్ర, పురుషోత్తం, భవాని, నవ్య, వరలక్ష్మి, అరుణ, యశోద, రామాంజులు, జరిపిటి శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూల్‌లో జోన్-5 మహిళా సదస్సులో పాల్గొన్న సర్పంచ్ పార్వతి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కర్నూల్ ఎస్ వి కాంప్లెక్స్‌లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ మనోహరి ఆధ్వర్యంలో జోన్-5 రాష్ట్ర మహిళా సదస్సు జరిగింది. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ,రాష్ట్రంలో మహిళా వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని ధ్వజమెత్తారు. మహిళలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు కాలేదని విమర్శించారు. 19-59 ఏళ్ల మహిళలకు నెలకు రు. 1,500 ఆడబిడ్డ నిధి ఇస్తామని చెప్పి, ఇప్పుడు దాని గురించి ప్రస్తావనే లేనని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో 11 రకాల సర్వీసుల్లో కేవలం 5 సర్వీసుల్లోనే అనుమతిస్తున్నారని ఎద్దేవా చేశారు. 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి రూ. 3,000 హామీలు కూడా నెరవేరలేదన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోగా, ఉన్న పింఛన్లు కూడా తొలగించారని ఆరోపించారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్న హామీపై మొదటి ఏడాది ఒకదానినే ఇచ్చారని పేర్కొన్నారు. "అమ్మ ఒడి" పథకాన్ని కాపీ చేసి "తల్లికి వందనం" పేరుతో ప్రకటించినా,



అది కూడా మొదటి ఏడాది అమలు కాలేదన్నారు. అంతేకాక, జగనన్న వైఎస్ఆర్ ఆసరా కింద 78,94,169 మంది మహిళలకు రూ. 25,570 కోట్లు, వైఎస్ఆర్ చేయూత కింద 26,98,933 మంది మహిళలకు రూ. 19,189 కోట్లు లబ్ధి చేకూర్చామని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలను పూర్తిగా మోసం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమావేశంలో నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షులు, మహిళా నగర అధ్యక్షురాలు కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, జడ్పిటిసి, ఎంపీపీలు, మహిళా విభాగ నాయకులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఆంజనేయస్వామి దేవాలయం

### - పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రామ స్తులు తహశీల్దార్ షాబుద్దీన్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లా డుతూ గ్రామంలో పురాతన శ్రీ ఆంజ నేయ స్వామి దేవాల యం దుర్వ్యవస్థకు గురై, శిథిలావస్థలోకి చేరింది. గర్భగుడి పైభాగంలో వేపచెట్టు కొమ్మ కూలిపడి, పైకప్పులు ధ్వంసమైందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో భక్తులు ఆలయంలోకి వెళ్లడా నికి భయపడుతు న్నారని వారు తెలిపారు. ఈ ఆల యం ఎండౌమెంట్స్ శాఖ పరిధిలో ఉన్న ప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి మరమ్మ త్తులు జరగకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన దేవాల యం ఈ విధంగా నిర్లక్ష్యానికి గురి కావడం బాధాకరమని వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సంబం ధిత పైఅధికారులు వెంటనే స్పందించి, ఆలయానికి తగిన జీర్ణోద్ధరణ చర్యలు తీసుకోవాలని, భక్తులకు భయరహిత వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయ పునరుద్ధరణ జరిగితేనే గ్రామానికి ఆధ్యాత్మిక శోభ తిరిగి వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో దేశాయి కరుణాకర్ రెడ్డి, గూడిపల్లి రెడ్డప్ప రెడ్డి, నాగభూషణం శెట్టి, ఆనంద్ బాబు, సతీష్ కుమార్, నగేష్ బాబు, ప్రతాప్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.